
4లో

**అన్నారం షరీఫ్ దర్గాపై ఇంత నిర్లక్ష్యమా?**


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 2 సంచిక -79 గురువారం 29 మే 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# విచారణకు కెసిఆర్ సిద్ధం

**కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరవుతారు**

**మాజీ ఎంపి వినోద్‌కుమార్ వెల్లడి**

**ఎర్రవెల్లిలో కెసిఆర్‌తో హరీశ్‌రావు భేటీ**



హైదరాబాద్ **మే 28(జర్నలిస్ట్ వార్త):** కాళేశ్వరం కమిషన్ నుంచి మాజీ సిఎం కెసిఆర్‌కు నోటీసులు వచ్చాయని,వాళ్లు ఏం అ డిగినా చెప్పడానికి ఆయన సిద్ధంగా ఉన్నారని బిఆర్ఎస్ నే త, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. మే డిగడ్డ మరమ్మతులకు కమిటీ ఏర్పాటును స్వాగతిస్తున్నట్లు చెప్పారు. మేడిగడ్డ ప్రాజెక్టు రిపేర్ చేయడానికి ఎన్.డి. ఎస్.ఎ రిపోర్ట్ అవసరం లేదని తాను ఇది వరకే చెప్పానని అన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు రిపేర్‌ను రాష్ట్ర ప్రభుత్వమే ఆ లోచించి విశ్లేషించి డిజైన్ చేసి రిపేర్ చేయాలని ఎన్.డి. ఎస్.ఎ సైతం చెప్పిందని గుర్తు చేశారు. తెలంగాణ భవన్‌లో బుధవారంమాజీ ఎంపి వినోద్‌కుమార్ మీడియాతో మాట్లాడారు. మేడిగడ్డ మరమ్మతులకు సంబంధించి పాండ్యా నేతృత్వంలో

# విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారు..!

**కాంగ్రెస్ వచ్చాక 55 వేల ఉద్యోగాల భర్తీ**


2లో.

**ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులకు మోసం**

**కెసిఆర్ కుటుంబంలో మాత్రం అందరికీ ఉద్యోగాలు**

**బిఆర్ఎస్ నేతలు కనిపిస్తే ఎక్కడిక్కడ నిలదీయండి**

**చదువుతోనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని హితవు**

**ఎస్సీ గురుకుల టాపర్లకు బహుమతులు అందించిన రేవంత్**



# ఖరీఫ్ పంటలకు మద్దతు ధర

**2025-26 ఖరీఫ్‌కు 14 పంటల కనీస మద్దతు ధర పెంపు**

**వరి ఎంఎస్‌పీ క్వింటాల్‌కు రూ. 2,369కి చేరింది**

**నైజర్‌సీడ్‌కు అత్యధికంగా రూ. 820 పెరుగుదల**

**సవరించిన వడ్డీ రాయితీ పథకం కొనసాగింపునకు ఆమోదం**

**కిసాన్ క్రెడిట్ కార్డుపై రైతులకు తక్కువ వడ్డీకే రుణాలు**

**మే 28(జర్నలిస్ట్ వార్త):** దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది రైతులకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. 2025-26 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి 14 రకాల పంటలకు కనీస మద్దతు ధరను (ఎంఎస్‌పీ) పెంచుతూ బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. మిగతాది 2లో...



# సరిహద్దుల్లో మాక్ డ్రిల్

**పాక్ సరిహద్దు జిల్లాల్లో మే 29న మాక్ డ్రిల్‌కు భారత ప్రభుత్వం సన్నాహాలు**

**గుజరాత్, పంజాబ్, రాజస్థాన్, జమ్ము కశ్మీర్‌లలో ప్రజలకు అవగాహన కార్యక్రమం**

**అత్యవసర పరిస్థితుల్లో స్పందించే తీరుపై స్థానికులకు శిక్షణ**

**మే 28(జర్నలిస్ట్ వార్త):** పాకిస్థాన్‌తో సరిహద్దులు పంచుకుంటున్న రాష్ట్రాల్లోని జిల్లాల్లో ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో ఎలా వ్యవహరించాలనే దానిపై అవగాహన కల్పించేందుకు భారత ప్రభుత్వం సిద్ధమైంది. ఇందులో భాగంగా మే 29వ తేదీన ఒక మాక్ డ్రిల్ నిర్వహించనున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమం ద్వారా సరిహద్దు ప్రాంతాలమిగతాది 2లో...



# ఏపీ, తెలంగాణ రెండు సమానమే...

**టిడిపి జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు**

తెలుగుదేశం పార్టీ (టీడీపీ) జాతీయ అధ్యక్షుడిగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత 30 ఏళ్లుగా పార్టీ అధ్యక్ష బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆయన, కడపలో జరుగుతున్న టీడీపీ మహానాడు రెండవ రోజున మరోసారి ఈ పదవికి ఎంపికయ్యారు. పార్టీ ఎన్నికల కమిటీ చైర్మన్ వర్ల రామయ్య, చంద్రబాబుతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ముఖ్యమంత్రి పార్టీ శ్రేణులను ఉద్దేశించి కీలక ప్రసంగం చేశారు, రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రగతికి సంబంధించిన పలు అంశాలపై స్పష్టతనిచ్చారు.

## మహానాడు వేదికగా ఏకగ్రీవ ఎన్నిక

- ఎన్నికను ప్రకటించి..ప్రమాణ స్వీకారం చేయించిన వర్ల రామయ్య
- బాబుకు మద్దతుగా పలువురు నామినేషన్లు
- గత 30 ఏళ్లుగా వరుసగా ఎన్నికవుతూ వస్తున్న చంద్రబాబు
- శక్తి ఉన్నంత వరకు ప్రజలకోసం పనిచేస్తానని బాబు హామీ
- శాంతిభద్రతల పరిరక్షణే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం
- రాయలసీమ, ఉత్తరాంధ్ర సర్వతోముఖాభివృద్ధికి ప్రణాళికలు



కడప,**మే 28(జర్నలిస్ట్ వార్త):** ముందుగా, తనను ఏకగ్రీవంగా ఎన్నుకుని గురుతర బాధ్యతను అప్పగించిన పార్టీ నేతలు, కార్యకర్తలందరికీ చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. "తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అసలైన బలం, బలగం" అని ఆయన ఉద్ఘాటించారు. కడప మహానాడు విజయవంతం కావడం పట్ల, ఉత్సాహంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. ఈ మహానాడులో ఆరు తీర్మానాలు, అర్థవంతమైన చర్చల ద్వారా రాబోయే 40 ఏళ్లకు ప్రణాళికలు రచించుకున్నామని, ప్రపంచపటంలో తెలుగుజాతిని అగ్రస్థానంలో నిలబెట్టే సత్తా ఒక్క తెలుగుదేశం పార్టీకే ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మహానాడుకు ప్రకృతి కూడా సహకరించిందని పేర్కొన్నారు.

మిగతాది 2లో...

## యువగళం పై పుస్తకం

**మహానాడు వేదికపై ఆవిష్కరించిన చంద్రబాబు**

కడప,**మే 28(జర్నలిస్ట్ వార్త):** వైకాపా అరాచక పాలనపై గళమెత్తుతూ తాను చేపట్టిన యువగళం పాదయాత్ర విశేషాలతో రూపొందించిన 'ద వాయిస్ ఆఫ్ పీపుల్' పుస్తకావిష్కరణ మహానాడు వేదికపై జరిగింది. తొలి ప్రతిని యువనేత నారా లోకేశ్ సీఎం చంద్రబాబుకు అందజేశారు. 2023 జనవరి 27న కుప్పం శ్రీవరదరాజస్వామి పాదాలచెంత నుంచి ప్రారంభించి 226 రోజులపాటు- లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఏపీ రాజకీయాలను మిగతాది 2లో...



# చిన్నారులపై అఘాయిత్యాలు ఇంకా ఎంతకాలం?

- కడప జిల్లా కంబాలదిన్నెలో మూడేళ్ల చిన్నారిపై అత్యాచారం, హత్య
- ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి
- బంధువే ఈ దారుణానికి పాల్పడటం సమాజానికి సిగ్గుచేటని పవన్ ఆవేదన
- నిందితుడిని శిక్షించి, భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూడాలని పిలుపు


2లో

# రాజ్యసభకు కమల్ హాసన్

- 2024 లోక్‌సభ ఎన్నికల్లో డీఎంకేతో కుదిరిన ఒప్పందం ప్రకారం ఎంఎన్ఎంకు రాజ్యసభ సీటు
- కమల్ హాసన్ అభ్యర్థిత్వాన్ని అధికారికంగా ప్రకటిస్తూ డీఎంకే ప్రకటన
- రాజ్యసభలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న 8 స్థానాలకు వచ్చే నెల 19న ఎన్నికలు
- ఇందులో తమిళనాడు నుంచి 6, అసోం నుంచి 2 స్థానాలు


2లో

## చిన్నారులపై అఘాయిత్యాలు
# ఇంకా ఎంతకాలం?

● కడప జిల్లా కంబాలదిన్నెలో మూడేళ్ల చిన్నారిపై అత్యాచారం, హత్య

● ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి



**అమరావతి,మే 28(జర్నలిస్ట్ వార్త):**
వైఎస్ఆర్ కడప జిల్లా మైలవరం మండలం కంబాలదిన్నె గ్రామంలో నాలుగు రోజుల క్రితం జరిగిన మూడేళ్ల చిన్నారిపై అత్యాచారం, హత్య ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అభం శుభం తెలియని పసిమొగ్గపై బంధువుగా చెప్పబడుతున్న వ్యక్తే ఈ ఘాతుకానికి పాల్పడటం సభ్య సమాజం సిగ్గుతో తలదించుకోవాల్సిన విషయమని ఆయన బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వార్త తన హృదయాన్ని తీవ్రంగా కలచివేసిందని, సమాజంగా మనం ఎక్కడ విఫలమవుతున్నామనే ప్రశ్న మన ముందు నిలిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారులపై అఘాయిత్యాలు ఇంకా ఎంతకాలం? యావత్ సమాజం తలదించుకునే ఆకృత్యానికి పాల్పడిన అటువంటి నరరూప మృగాళ్ళను కఠినంగా శిక్షించాలి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటన వివరాలను అధికారుల ద్వారా తెలుసుకున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. "గతంలో కథువాలో ఆసిఫా అనే చిన్నారిపై జరిగిన దారుణమైన అఘాయిత్యం, హత్య ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది. అప్పుడు కూడా రోడ్డుపైకి వచ్చి పోరాటం చేశాను. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని బలంగా కోరుకున్నాను. అయినా మళ్లీ ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయంటే, నిందితుల్లో చట్టం నుంచి తప్పించుకోవచ్చనే ధీమా కారణం కావొచ్చు" అని ఆయన వ్యాఖ్యానించారు.
ఈ దారుణానికి పాల్పడిన కిరాతకుడిని పోలీసులు ఇప్పటికే అరెస్టు చేసి, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి పూర్తిస్థాయి దర్యాప్తు చేస్తున్నారని పవన్ కల్యాణ్ వెల్లడించారు. నిందితుడికి అత్యంత కఠినంగా శిక్ష పడేలా చూడాలని, భవిష్యత్తులో ఇలాంటి పైశాచిక చర్యలకు పాల్పడాలంటేనే భయం పుట్టేలా చర్యలు తీసుకోవాలని న్యాయశాఖ, పోలీస్ శాఖ ఉన్నతాధికారులను, డీజీపీని, హోంశాఖ మంత్రి అనిత గారిని ఆయన కోరారు.
చిన్నారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన పవన్ కల్యాణ్, నిందితులకు కఠిన శిక్ష పడేలా కూటమి ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందని హామీ ఇచ్చారు. చిన్నారులపై జరుగుతున్న ఇలాంటి అఘాయిత్యాలకు అడ్డుకట్ట వేయడానికి సమాజం మొత్తం మేల్కోవాల్సిన అవసరం ఉందని, దోషులకు కఠిన శిక్షలు విధించడం ద్వారానే భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలను నివారించగలమని ఆయన అభిప్రాయపడ్డారు.

# రాజ్యసభకు కమల్ హాసన్



**మే 28(జర్నలిస్ట్ వార్త):**
ప్రముఖ సినీనటుడు, మక్కల్ నీది మయ్యమ్ (ఎంఎన్ఎం) పార్టీ వ్యవస్థాపకుడు కమల్ హాసన్ రాజ్యసభకు వెళ్లడం దాదాపు ఖరారైంది. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో డీఎంకేతో కుదిరిన ఒప్పందం ప్రకారం ఎంఎన్ఎంకు రాజ్యసభ సీటు కేటాయించారు. ఇందులో భాగంగా కమల్ హాసన్ అభ్యర్థిత్వాన్ని అధికారికంగా ప్రకటిస్తూ డీఎంకే బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది.రాజ్యసభలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న 8 స్థానాలకు వచ్చే నెల 19న ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో తమిళనాడు నుంచి 6, అసోం నుంచి 2 స్థానాలు ఉన్నాయి. తమిళనాడులో ఈ స్థాయిలో డీఎంకేకు 134 మంది శాసనసభ్యులు ఉన్న నేపథ్యంలో ఆరు సీట్లలో నాలుగు డీఎంకేకు, మిగిలిన రెండు అన్నాడీఎంకేకు దక్కే అవకాశాలు ఏన్నాయి.ఈ నేపథ్యంలో బుధవారం డీఎంకే తన నలుగురు అభ్యర్థులను ప్రకటించింది. వారిలో కమల్ కూడా ఉన్నారు. మిగిలిన ముగ్గురు అభ్యర్థులు.. ప్రస్తుత రాజ్యసభ సభ్యుడు విల్సన్, ప్రఖ్యాత రచయిత సల్మా, ఎస్.ఆర్. శివలింగం. దీంతో కమల్ హాసన్ రాజ్యసభలో అడుగుపెట్టడం ఖాయమేనని చెప్పవచ్చు.2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో కమల్ హాసన్ తన పార్టీ ఎంఎన్ఎం ద్వారా ఇండియా కూటమికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా డీఎంకే – ఎంఎన్ఎం మధ్య ఒక అంగీకారం జరిగినట్లు తమిళ మీడియా కథనాలు వెల్లడించాయి. కమల్ హాసన్‌కు 'లోక్‌సభకు పోటీ చేయాలా? లేక రాజ్యసభకు వెళ్లాలా?' అనే ఎంపికను డీఎంకే ఇచ్చినట్లు సమాచారం. చివరికి కమల్ రాజ్యసభ వైపు మొగ్గు చూపినట్లు ఆ కథనాల ప్రకారం తెలుస్తోంది.

# విచారణకు కెసిఆర్ సిద్ధం

రిపేర్ చేయడానికి ప్రభుత్వం కమిటి వేసిందని, ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా మరమ్మతులు చేయాలన్నారు. ఎన్‌డిఎస్‌ఎకు నిర్ణయాధికారం వదిలేయకుండా రాష్ట్ర ప్రభుత్వం మేడిగడ్డ బ్యారేజ్ మరమ్మతులు చే యవచ్చని మొదటి నుంచి తాను చెబుతూనే ఉన్నానని పేర్కొన్నారు. మేడిగడ్డ వద్ద నీళ్లు నిల్వ చేయకపోవడంతో నీళ్లు సముద్రం పాలు అవుతున్నాయని తెలిపారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు ఏమీ కాలేదని, మేడిగడ్డ ప్రాజెక్టును రిపేర్ చేయడానికి వేసిన కమిటీ ఆలస్యం చేయకుండా రి పేర్ పనులు ప్రారంభించాలని, ఈ విషయంలో ఉత్తమ్ కు మార్ రెడ్డి చొరవ తీసుకోవాలి విజ్ఞప్తి చేశారు. కవిత వ్యాఖ్యలపై ఇప్పటికే తమ పార్టీ  వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ స్పందించారని, అందరూ స్పందించాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు.

**కెసిఆర్‌తో హరీశ్‌రావు మరోసారి భేటీ %-**

%కాళేశ్వరం కమిషన్ నోటీసుల నేపథ్యంలో మాజీ మంత్రి హరీష్ రావు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌తో సమావేశమయ్యారు. ఇప్పటికే రెండుసార్లు కెసిఆర్‌తో సమావేశమైన హరీష్‌రావు, తాజాగా బుధవారం మరోమారు భేటీ అయ్యారు. ఎర్రవల్లిలోని నివాసానికి వెళ్లి ఆయన కెసిఆర్‌తో సమావేశమై కాళేశ్వరం కమిషన్ నోటీసులపై చర్చించినట్లు సమాచారం. కాళేశ్వరం ఆనకట్టల సంబంధిత అంశాలపై విచారణ చేస్తున్న జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ కెసిఆర్‌తో పాటు హరీష్ రావు, ఈటల రాజేందర్‌కు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. జూన్ 5న తేదీన కెసిఆర్, 6వ తేదీన ఈటల రాజేందర్, 9వ తేదీన హరీష్ రావు కమిషన్ ముందు హాజరుకావాల్సి ఉంది. నోటీసుల నేపథ్యంలో కెసిఆర్ ఇప్పటికే న్యాయనిపుణులు, రిటైర్డ్ ఇంజినీర్లతో సంప్రదింపులు జరుపుతున్నారు. నోటీసులు, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన విషయాలు, విచారణ, క్రాస్ ఎగ్జామినేషన్ సందర్భంగా జస్టిస్ పీసీ ఘోష్ ప్రస్తావిస్తున్న అంశాలు, తదితరాల గురించి చర్చించినట్లు తెలిసింది.

# ఖరీఫ్ పంటలకు మద్దతు ధర

(మొదటి పేజి తరువాయి)

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఈఏ) ఈ ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసింది. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.
పెంచిన ధరల ప్రకారం, సాధారణ రకం వరి ధాన్యం కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ. 69 పెరిగి రూ. 2,369కి చేరింది. అదే విధంగా 'ఏ' గ్రేడ్ రకం వరి ధాన్యం ధర క్వింటాల్‌కు రూ. 2,389గా నిర్ధారించారు. ఈసారి అత్యధికంగా నైజర్‌సీడ్ (ఒడిసలు) ఎంఎస్‌పీ క్వింటాల్‌కు రూ. 820 పెరిగింది. ఆ తర్వాతి స్థానాల్లో రాగి (రూ. 596), పత్తి (రూ. 589), నువ్వులు (రూ. 579) ఉన్నాయి. మొక్కజొన్న ఎంఎస్‌పీ రూ. 2,225 నుంచి రూ. 2,400కు పెరిగింది. నూనెగింజల విషయానికొస్తే, వేరుశనగపై రూ. 480, పొద్దుతిరుగుడు విత్తనాలపై రూ. 441, సోయాబీన్‌పై రూ. 436 చొప్పున మద్దతు ధరను పెంచారు. పప్పుధాన్యాలలో కంది మద్దతు ధర రూ. 450, పెసరపప్పు రూ. 86 పెరగ్గా, మినుములకు రూ. 400 అదనంగా లభించనుంది.
రైతుల ఆదాయాన్ని పెంచడం, వ్యవసాయ రంగంలో ఇబ్బందులను తగ్గించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిర్ణయాలు తీసుకుందని తెలుస్తోంది. జూన్‌లో ప్రారంభమయ్యే రుతుపవనాల సాగు సీజన్‌కు ముందే ఈ ప్రకటన వెలువడటం గమనార్హం. ఇది రైతులు ఏ పంటలు వేయాలనే విషయంలో నిర్ణయం తీసుకోవడానికి దోహదపడుతుంది. మార్కెట్‌లో ధరలు పడిపోయినప్పటికీ, రైతులకు కనీస గిట్టుబాటు ధర లభించేలా ఎంఎస్‌పీ భరోసా కల్పిస్తుంది.కనీస మద్దతు ధరల పెంపుతో పాటు, సవరించిన వడ్డీ రాయితీ పథకాన్ని (%వీ×రూా%) 2025-26 ఆర్థిక సంవత్సరానికి కూడా కొనసాగించాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. ఈ పథకం కింద రైతులకు ఇచ్చే స్వల్పకాలిక రుణాలపై ప్రస్తుతం ఉన్న 1.5% వడ్డీ రాయితీ యథాతథంగా కొనసాగుతుంది.కిసాన్ క్రెడిట్ కార్డ్ (కేసీసీ) ద్వారా రైతులకు సులభంగా రుణాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. దీని కింద రైతులు రూ. 3 లక్షల వరకు స్వల్పకాలిక రుణాలను 7% వడ్డీకే పొందవచ్చు. ఇందులో 1.5% ప్రభుత్వం రాయితీగా భరిస్తుంది. దీంతో రుణాలిచ్చే బ్యాంకులకు, సంస్థలకు భారం తగ్గుతుంది. అంతేకాకుండా, తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించే రైతులకు అదనంగా 3% ప్రోత్సాహక రాయితీ (%ూ=×%) లభిస్తుంది. దీనివల్ల రైతులకు కేవలం 4% వడ్డీకే రుణం అందుబాటులోకి వస్తుంది. పశుసంవర్ధక లేదా మత్స్య పరిశ్రమ కోసం రుణాలు తీసుకునే వారికి రూ. 2 లక్షల వరకు ఈ ప్రయోజనం వర్తిస్తుంది.

# ఉద్రిక్తతల మధ్య సరిహద్దుల్లో మాక్ డ్రిల్

ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు, ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు వారిని సన్నద్ధం చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా తెలుస్తోంది.పంజాబ్, గుజరాత్, రాజస్థాన్‌లతో పాటు కేంద్రపాలిత ప్రాంతమైన జమ్ము కశ్మీర్‌లోని ఎంపిక చేసిన సరిహద్దు జిల్లాల్లో ఈ మాక్ డ్రిల్‌ను చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో సరిహద్దు రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే సూచనలు జారీ చేసినట్లు సమాచారం. ఇటీవల పహల్గామ్ వద్ద జరిగిన ఉగ్రవాద దాడి అనంతరం భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. ఈ పరిస్థితుల దృష్ట్యా పౌరుల సంసిద్ధతను పెంచడం అత్యవసరమని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.కాగా, పౌర సన్నద్ధతను సమీక్షించేందుకు 'ఆపరేషన్ అభ్యాస్' పేరిట మే 7వ తేదీన దేశవ్యాప్తంగా ఒక మాక్ డ్రిల్‌ను నిర్వహించారు. అదే రోజున, భారత సైనిక దళాలు 'ఆపరేషన్ సిందూర్'ను కూడా చేపట్టాయి. ఈ ఆపరేషన్‌లో భాగంగా పాకిస్థాన్ భూభాగంపై, పీవోకేలోని ఉగ్రవాద శిబిరాలు, సైనిక స్థావరాలపై భారత దళాలు దాడులు చేసి వాటిని ధ్వంసం చేశాయి.

# విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారు

**హైదరాబాద్,మే 28(జర్నలిస్ట్ వార్త):**
గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆడుకుందని, ఉద్యోగాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండపడ్డారు. తమ ఇంట్లో ఉద్యోగాలు వస్తే చాలనే ధోరణిలో నిరుద్యోగులను మోసం చేసిందని అన్నారు. తమ ప్రభుత్వం హయాంలో మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. గతంలో కేసీఆర్ కుటుంబ సభ్యులకు మాత్రం ఉద్యోగాలు వచ్చాయని ఆయన వ్యంగ్యంగా అన్నారు.తెలంగాణ వస్తే.. ఉద్యోగాలు వస్తాయని భావించిన యువత ఆశలపై నీళ్లు చల్లారు. మాజీ సీఎం తన ఇంట్లో ఉద్యోగాలు ఇచ్చుకున్నారు గానీ, రాష్ట్రంలోని పేదలకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదు. తన ఇంట్లో వాళ్లు ఒక చోట ఓడిపోతే మరోచోట పదవులు ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చుకున్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల్లోనే 55వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసింది. ఇంకా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత సంఖ్య లక్షల్లో ఉంది. బుధవారం హైదరాబాద్‌లోని బాబూ జగజ్జీవన్‌రామ్ భవన్‌లో ఎస్సీ గురుకులాల్లో టెన్త్, ఇంటర్ చదివి.. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా బహుమతుల ప్రదానం చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత పదేళ్లలో ఉద్యోగాల భర్తీకి ఎందుకు నోటిఫికేషన్లు ఇవ్వలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన నిలదీశారు. పీజీలు చేసిన విద్యార్థులు ఎంతో విలువైన కాలాన్ని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకున్న పిల్లలకు తాము ఉద్యోగాలు ఇస్తున్నామని తెలిపారు. ఒక్క ఏడాదిలోనే 59 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. గత 15 ఏళ్లుగా గ్రూప్-1 పరీక్షలు నిర్వహించలేదన్నారు. తమ హయాంలో 563 గ్రూప్-1 పోస్టులు భర్తీ చేస్తున్నామని వివరించారు. గ్రూప్-1లో 89శాతం పోస్టులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు దక్కాయని సీఎం రేవంత్ రెడ్డి సోదాహరణగా వివరించారు. ఈ రోజు అంటే బుధవారం తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి జయంతి అని గుర్తు చేశారు. వారి స్ఫూర్తిని కొనసాగించేం దుకు తెలుగు యూనివర్సిటీకి వారి పేరు పెట్టుకున్నామన్నారు. కోటిలోని మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టుకున్నామని తెలిపారు. ప్రజల కోసం పాటుపడిన వారే చరిత్రలో నిలిచిపోతారని



ఆయన స్పష్టం చేశారు. జవహర్ లాల్ నెహ్రూ, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తోందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. కులం వల్ల ఎవరికీ గుర్తింపు రాలేదు... మంచి చదువుతోనే అందరికీ గుర్తింపు వచ్చిందని చెప్పారు. ఆత్మనూన్యత భావాన్ని వీడాలంటూ దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. వారిలోని ఆత్మనూన్యత భావాన్ని తొలగించేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బర్రెలు, గొర్రెలు, చేపలు వంటి స్కీములు తెచ్చారని గుర్తు చేశారు. కానీ మీకు చదువు చెప్పి రాజ్యాధికారంలో భాగస్వాములను చేస్తామని ఎందుకు చెప్పలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు.
ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా పదేళ్లు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడింది వాస్తవం కాదా? అని ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. కానీ మేం మొదటి ఏడాదిలోనే 59 వేల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశామని స్పష్టం చేశారు. మొదటి ఏడాదిలోనే ఇన్ని ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని తెలిపారు. అంతేకాదు గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు సైతం విడుదల చేశామన్నారు. కానీ నోటికాడి కూడును కింద పడేసినట్లు-.. రాజకీయ కుట్రతో నియామక పత్రాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని గత ప్రభుత్వ పెద్దలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో గ్రూప్ 1 పరీక్షలు కూడా నిర్వహించని పార్టీలు కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్నారన్నారు. అందుకే ఇది సామాజిక సమస్యగా మారుతోందని పేర్కొన్నారు.వాళ్లింట్లో ఎన్నికల్లో ఓడిపోతే ఆరు నెలలు తిరగకుండానే ఇంకో ఉద్యోగం ఇచ్చుకున్నారని బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్‌రెడ్డి నిప్పులు చెరిగారు. కానీ మీకుమాత్రం ఉద్యోగాలు రాకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. అలాంటి వారు మీకు ఎదురైతే ప్రశ్నించండంటూ యువతకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మొదటి పాతికేళ్ల వయసు వరకు బాగా చదువుకుంటేనే మీరు మీ జీవితంలో రాణిస్తారన్నారు. తప్పుదారి పడితే కన్న తల్లిదండ్రులు తలదించుకునే పరిస్థితి ఉంటుందని విద్యార్థులకు ఆయన కీలక సూచన చేశారు. అలాంటి పరిస్థితులు ఎప్పుడూ తెచ్చుకోవద్దంటూ విద్యార్థులకు హితవు పలికారు. కష్టపడండి.. సెల్ఫ్ కాన్ఫిడెన్స్‌తో రాణించి తల్లిదండ్రులకే కాదు.. రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. వందేళ్ల ఉస్మానియా చరిత్రలో తొలిసారిగా దళితుడిని వైస్ చాన్స్‌లర్‌గా నియమించిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. విద్యా కమిషన్ చైర్మన్‌గా ఆకునూరి మురళిని నియమించామని గుర్తు చేశారు. అలాగే అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్‌ను ప్రజా ప్రభుత్వంలో ఎంపిక చేసుకున్నామని వివరించారు. వీరందరికీ కేవలం కులం ప్రాతిపదికన గుర్తింపు రాలేదు.. చదువుకున్నారు కాబట్టే వారికి ఈ గుర్తింపు వచ్చిందని విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందన్నారు. అన్ని రంగాల్లో మీరు రాణించాలని మనస్ఫూర్తిగా తాను కోరుకుంటు-న్నానని తెలిపారు. సమాజంలో రుగ్మతలు, అసమానతలు తొలగించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు.చాలా మంది మహనీయులకు గుర్తింపు తెచ్చింది కులం కాదు.. చదువు మాత్రమే. ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే చదువుతోనే సాధ్యమవుతుంది. సమాజంలో రుగ్మతలు, అసమానతలు తొలగించాల్సిన అవసరం ఉంది. యంగ్ ఇండియా నా బ్రాండ్.. నా బ్రాండ్ అంబాసిడర్లు మీరే అని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు విద్యార్థులు ఏర్పాటు చేసిన చిత్రప్రదర్శనను సిఎ ఆసక్తిగా తిలకించారు.

# ఏపీ, తెలంగాణ రెండు సమానమే...

(మొదటి పేజి తరువాయి)

హైదరాబాద్‌ను అభివృద్ధి చేసి, సైబరాబాద్‌ను సృష్టించింది టీడీపీయేనని, ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు రెండూ తనకు సమానమేనని చంద్రబాబు అన్నారు. 47 ఏళ్లుగా ఆదరించిన ఆంధ్రప్రదేశ్ రుణం తీర్చుకోవాలనే రాత్రింబవళ్లు శ్రమిస్తున్నానని, రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరందించి రైతుల రుణం తీర్చుకోవడమే తన లక్ష్యమని పునరుద్ఘాటించారు. అమరావతిని ప్రజారాజధానిగా నిర్మించేందుకు ప్రాజెక్టులను పట్టాలెక్కించామని, తన హైకమాండ్ అయిన కార్యకర్తలు, ప్రజల ఆశీస్సులతో ఒక్కొక్కటిగా అన్నీ సాధిస్తామని చెబుతూ చంద్రబాబు తన ప్రసంగాన్ని ముగించారు.

**శాంతిభద్రతల పరిరక్షణ %-% గంజాయిపై ఉక్కుపాదం**

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లపాటు ప్రజల ఆస్తులకు రక్షణ కరువైందని, గంజాయి, డ్రగ్స్ వంటివి విచ్చలవిడిగా రాజ్యమేలాయని ఆరోపించారు. "వైసీపీ హయాంలో ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి సాగు ఒక కుటీర పరిశ్రమగా మారింది. గత ప్రభుత్వ అధినేతే తన బాబాయ్‌ను హత్య చేయించి, ఆ నిందను నాపై మోపే ప్రయత్నం చేశారు," అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నక్సలిజం, ఫ్యాక్షనిజం, రౌడీయిజాన్ని రూపుమాపిన ఘనత టీడీపీదేనని గుర్తుచేశారు.

"శాంతిభద్రతల విషయంలో ఎవరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దు. తప్పు చేసిన వారు ఎంతటివారైనా సరే, కఠినంగా శిక్షిస్తాం, చండశాసనుడిలా వ్యవహరిస్తా" అని హెచ్చరించారు.

**రాయలసీమ సస్యశ్యామలం %-% జలవనరుల అభివృద్ధి**

రాయలసీమను కరవు సీమగా, ఎడారి సీమగా మారనీయబోమని చంద్రబాబు హామీ ఇచ్చారు. తెలుగుగంగ, హంద్రీనీవా, గాలేరు నగరి వంటి ప్రాజెక్టులకు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారని, తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత వాటిని మరింత ముందుకు తీసుకెళ్లానని తెలిపారు. ఉద్యాన పంటలతో అనంతపురం జిల్లా నేడు ఆర్థికంగా ముందంజలో ఉండటానికి టీడీపీ ప్రభుత్వ కృషే



కారణమన్నారు. ఈ ఏడాది రాయలసీమ నీటి ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.3,800 కోట్లు కేటాయించామని, పోలవరం తర్వాత అత్యధిక నిధులు ఖర్చు చేస్తున్న ప్రాజెక్టు హంద్రీనీవానే అని వివరించారు. వెలిగొండ ప్రాజెక్టును కూడా ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తామన్నారు.
తెదేపా జాతీయ అధ్యక్షుడిగా మరోసారి చంద్రబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు మహానాడు వేదికగా పార్టీ ఎన్నికల కమిటీ ఛైర్మన్ వర్ల రామయ్య ప్రకటించారు. అనంతరం ఆయన అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీనేతలు చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. 1995లో మొదటి సారిగా చంద్రబాబు పార్టీ పగ్గాలు చేపట్టారు. గత 30 ఏళ్లుగా అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తెదేపాలో ప్రతి రెండేళ్ళకోసారి అధ్యక్షుడి ఎన్నిక జరుగుతుంది. టీ-డీపీ నాయకులంతా ఆయన్ను ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. 1995లో చంద్రబాబు తొలిసారి తెలుగుదేశం పార్టీ పగ్గాలు చేపట్టారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆయన ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నికవుతున్నారు. మహానాడు రెండవ రోజున పార్టీ అధ్యక్ష పదవికి సంబంధించి చంద్రబాబు నామినేషన్లను పలువురు నేతలు ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలకు పార్టీ నేతలంతా మద్ధతు తెలిపారు. దీంతో చంద్రబాబు నాయుడు టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చంద్రబాబును జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల కమిటీ ఛైర్మన్ వర్ల రామయ్య మహానాడు వేదికపై ప్రకటించారు. చంద్రబాబు పార్టీ పగ్గాలు చేపట్టాక.. కడపతో కలుపుకుని ఇప్పటి వరకు 25 మహానాడులు నిర్వహించారు. కరోనా నేపథ్యంలో రెండేళ్లు జూమ్ ద్వారా మహానాడు నిర్వహించారు. చంద్రబాబును 12వ సారి టీడీపీ అధినేతగా మహానాడు ఎన్నుకుంది. అనంతరం జాతీయ పార్టీ అధ్యక్షుడిగా చంద్రబాబుతో వర్ల రామయ్య ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. దేవుడు ఇచ్చిన శక్తితో పార్టీని సమర్థంగా నడిపించేందుకు కృషి చేస్తానని అన్నారు. మరోసారి జాతీయ అధ్యక్షుడిగా ఎన్ని-కై-న అనంతరం మహానాడులో పార్టీ శ్రేణులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. నా ఎంపికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ  ధన్యవాదాలు. తెలుగు జాతి ఉన్నంత వరకు తెదేపా ఉంటుంది. నా బలం, బలగం తెదేపా. నాపై కార్యకర్తలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా. మహానాడులో ఆరు శాసనాలపై అర్థవంతంగా చర్చలు జరిగాయి. రాబోయే 40 ఏళ్లకు ప్రణాళిక రచించుకున్నాం. నక్సలిజం రూపుమాప డానికి నిరంతరం పోరాడిన పార్టీ తెదేపా. రాయలసీమలో ఫ్యాక్షనిజం తుదముట్టించి అభివృద్ధికి బాటలు పరిచాం. రాయలసీమ రాళ్ల సీమ కాదు..రత్నాల సీమగా మారుస్తానని చెప్పాం. కోనసీమ కంటే సంపదలో అనంతపురం ముందుండడానికి తెదేపా కారణం. హైదరాబాద్‌లో మత ఘర్షణలను పూర్తిగా కట్టడి చేశాం. తెదేపా అధికారంలో ఉంటే అందరికీ రక్షణ ఉంటుంది. 2027 నాటికి పోలవరం పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. హంద్రీనీవా కింద చివరి భూములకు నీళ్ల కోసం రూ.3,800 కోట్లు- ఖర్చు చేశాం. పోలవరం తర్వాత హంద్రీనీవాకు భారీగా ఖర్చు చేస్తున్నాం. వెలిగొండతో పాటు-మిగతా ప్రాజెక్టులను పూర్తి చేస్తాం అని చంద్రబాబు అన్నారు.

# యువగళం పై పుస్తకం

మలుపుతిప్పింది.2,097 గ్రామాల మీదుగా 226 రోజులపాటు- 3,132 కి.మీ మేర జైత్రయాత్రలా సాగింది. పాదయాత్రలో తనకు ఎదురైన అనుభవాలు, యాత్రను అడ్డగించేందుకు నాటి వైకాపా ప్రభుత్వం అడుగడుగునా సృష్టించిన అడ్డంకులు, ఆనాటి అరాచకపాలనలో ప్రజలు ఎదుర్కొన్న కష్టాలు, కన్నీటిగాథలను ఈ పుస్తకంలో సచిత్రంగా కళ్లకు కట్టినట్లుగా చూపారు. పుస్తకాన్ని ఆసక్తిగా తిలకించిన చంద్రబాబు.. యువనేత లోకేశ్‌ను అభినందించారు. యువగళం పాదయాత్ర ద్వారా రాష్ట్ర ప్రజల్లో చైతన్యం నింపారని, ఆనాటి అనుభవాలను పుస్తకరూపంలో తేవడం బాగుందంటూ ప్రశంసించారు.

# అధికారికంగా తవ్వుతున్నారా?
# అనధికారికంగా తరలిస్తున్నారా?

**- గ్రానైట్ క్వారీ వద్ద మొరం తవ్వకాలు చేస్తున్నారు - అనుమతులు లేకుండా రవాణా చేస్తున్నట్లు అనుమానాలు**

**- సంబంధిత అధికారుల ప్రోత్సాహం ఉందని ఆరోపిస్తున్న గ్రామస్తులు**



**హనుమకొండ/మే 28(జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం వనమాల కనపర్తి గ్రామ శివారులోని గ్రానైట్ క్వారీ వద్ద అనుమతులు లేని మొరం(%స్త్రతీఖజవశ్రీ%) తవ్వకాలు చేస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. బుధవారం జెసిబి మిషనరీ ద్వారా తవ్వకాలు చేసిన మొరం టిప్పర్ లారీల ద్వారా కనపర్తి గ్రామ శివారు నుంచి కొండపర్తి, తిమ్మాపురం గ్రామాల మీదుగా వరంగల్ పట్టణానికి తరలిస్తున్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ఇట్టి విషయమై గ్రామస్తుల ఆరోపణల ప్రకారం అక్రమ తవ్వకాలు చేస్తున్నారా? లేక అనుమతులతో తవ్వకాలు నిర్వహిస్తున్నారా? అనే విషయం ప్రశ్నార్థకంగా మారింది. సంబంధిత అధికారులు ఆ పరిసరాల్లో పర్యటిస్తే, అసలు సంగతి బయటపడే అవకాశం ఉంటుంది. దాదాపు అ పరిసరాల్లో గతం నుంచి ఇప్పటివరకు అధికారులు పర్యటించిన సందర్భాలు లేవని స్థానికులు వివరిస్తున్నారు. ఇలాంటి ప్రయత్నాలు అధికారుల సహకారంతోనే చేస్తున్నారు. అక్రమంగా లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారని స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు
# ఆపదమిత్ర వాలంటీర్లు బాధ్యతతో సేవలు అందించాలి

**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**మడికొండలోని దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రంలో జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఆపదమిత్ర వాలంటీర్ల శిక్షణ కార్యక్రమం ప్రారంభం**




**హనుమకొండ/మే28(జర్నలిస్ట్ వార్త):** ఆపదమిత్ర వాలంటీర్లు ప్రకృతి విపత్తులు, ఆపద సమయాల్లో బాధ్యతతో తమ సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా మడికొండ శివారులోని దుర్గభాయి మహిళా శిశు వికాస కేంద్రం ప్రాంగణంలో జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఆపద మిత్ర వాలంటీర్ల శిక్షణ కార్యక్రమం జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ ఏదైనా విపత్తులు, ఆపద సమయంలో ప్రాణ,ఆస్తి నష్టం వాటిల్లకుండా కాపాడేలా ఆపద మిత్ర వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య, ఆరోగ్య, మత్స్య, అగ్నిమాపక శాఖలను భాగస్వామ్యం చేస్తూ ఆ శాఖ ల అధికారులు సీపీఆర్ చేయడం, అగ్ని ప్రమాదాల నుండి కాపాడడం, వరదలు సంభవించినప్పుడు ఎలా రెస్క్యూ చేస్తారనే వివరాలను తెలియజేస్తారని అన్నారు. వాలంటీర్లు తమ చుట్టుపక్కల సంభవించే విపత్తులు, అగ్ని ప్రమాదాల సమాచారం అధికారులకు అందజేయాలన్నారు. తమ చుట్టుపక్కల సంభవించే విపత్తుల భారీ నుండి కాపాడేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా అగ్నిమాపక అధికారి నాగరాజు మాట్లాడుతూ ప్రకృతి విపత్తులు, ఇతర ఆపద సమయంలో ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా కాపాడేందుకు ఆపద మిత్ర వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆపద మిత్ర వాలంటీర్లకు 12రోజుల పాటు ప్రకృతి విపత్తు, ఆపద సమయాలలో ఏవిధంగా కాపాడవచ్చనే వివరాలను శిక్షణ కార్యక్రమం లో తెలియజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల, మెప్మా కోర్డినేటర్ రజిత రాణి, మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ జయశ్రీ, తదితరులతో పాటు ఆపద మిత్ర వాలంటీర్లు పాల్గొన్నారు.

# ధాన్యం కోనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**- మ్యాచ్వర్ వచ్చిన దాన్యం మిల్లులకు తరలించాలని ఆదేశం - కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు సలహాలు, సూచనలు**

**- తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల విజ్ఞప్తి - స్పందించిన కలెక్టర్ చర్యలు తీసుకుంటామని వెల్లడి**





**వరంగల్/మే 28(జర్నలిస్ట్ వార్త):** రైతులు అధైర్యపడవదని, రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, అధికారులు క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్లు, రవాణా వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా వరంగల్ జిల్లా మండల కేంద్రంలోని ఖానాపూర్, పెద్దమ్మ గడ్డ, మనుబోతుల గడ్డ, పర్వతగిరి మండలంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం సేకరణ, రవాణా తదితర అంశాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి పరిశీలించారు. జిల్లాలో అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, రైతుల పండించిన వరి ధాన్యం పట్ల తడవకుండా తీసుకొంటున్న జాగ్రత్తలను కలెక్టర్ పరిశీలించి, సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు. రైతులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన ప్రకారం రైతుల నుండి ధాన్యం పక్కాగా సేకరించడం జరుగుతుందని, ఎలాంటి ఆందోళనకు రైతులు గురి కావద్దని కలెక్టర్ సూచించారు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు ఆదేశించారు. మ్యాచ్చర్ వచ్చిన ధాన్యాన్ని త్వరగా మిల్లులకు పంపించే ఏర్పాటు చేయాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. రానున్న 3 రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ తెలిపిందన్నారు. జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు. టార్పాలిన్స్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, వర్షం పడ్డప్పుడు ఎలా వ్యవహరించాలో రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు, సివిల్ సప్లై, సహకార శాఖ, ఐకెపి, హార్టికల్చర్, తదితర సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించే కొనుగోలు కేంద్రాలలో లక్ష్యానికి చెరువలో ఉన్నామని, రైతులు అనవసర వదంతులు నమ్మవద్దని కోరారు. ధాన్యం తరలింపుపై జాప్యం ఉన్నచోట సంబంధిత అధికారులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి వెంటనే ధాన్యాన్ని తరలించుటకు తగు ఆదేశాలు జారీ చేశారు. తడిసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని రైతులు కోరగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి రైస్ మిల్లర్లకు తరలించేలా చర్యలు తీసుకొంటామని అన్నారు. ఈ



కార్యక్రమంలో డిఆర్డిఓ కౌసల్య దేవి, జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా పౌర సరఫరాల జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా పోరా సంభవ సరఫరాల ఆధికారి కిష్టయ్య, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహశీల్దార్లు, మహిళా సంఘాల ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి
**-కలెక్టర్ సత్య శారద**



**నర్సంపేట/మే28(జర్నలిస్ట్ వార్త):**ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం ఖానాపూర్ మండల కేంద్రంలోని మ్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, పెద్దమ్మ గడ్డ, మనుబోతుల గడ్డ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలని తెలిపారు.ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షం పడే అవకాశం ఉన్నప్పుడు పట్టాలను కప్పి ఉంచాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు ఆదేశించారు. కేంద్రాల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.ధాన్యం రవాణాకు సరిపడా వాహనాలు, హమాలీలు సమకూర్చుకోవాలని తెలిపారు.గోనె సంచుల కొరత లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమం ల్లో డి ఆర్ డి ఓ కౌసల్య దేవి, జిల్లా సహకార అధికారి నీరజ, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా పోరా సరఫరాల ఆధికారి కిష్టయ్య, మహిళా సంఘాల ప్రతినిధులు రైతులు తదితరులు ఉన్నారు.

## డ్రైనేజీ సమస్య తొలగించిన జిడబ్ల్యూఎంసీ అధికారులు




**హనుమకొండ/మే 28(జర్నలిస్ట్ వార్త):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 64వ, డివిజన్ మడికొండ పరిధిలో 20 లక్షల రూపాయల నిధులతో ఇటీవల వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కాలనీ వీధులలో పర్యటించి, ప్రజల పరిస్థితులను ఎమ్మెల్యే స్వయంగా సందర్శించారు. కురుస్తున్న వర్షాల కారణంగా ఆ కాలనీ ప్రజలంతా ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని వారు గ్రహించారు. ఈ సందర్భంగా జిడబ్ల్యూఎంసీ అధికారులు డ్రైనేజీ పనులను నిర్వర్తించి, ప్రజలకు రక్షణ కల్పించాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశానుసారం వరంగల్ జిడబ్ల్యూఎంసీ అధికారులు తన సిబ్బందితో కలిసి బుధవారం సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ క్రమంలో డ్రైనేజీ కాలువ పనులను ప్రారంభించారు. ముంపునకు గురికాకుండా కాలనీవాసుల సంరక్షణ కోసం నిర్వహించిన కాలువ పనులను అధికారులు త్వరితగతిన పూర్తి చేయడంతో కాలనీవాసులు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## డయల్ యువర్ ఎమ్మెల్యే ఫోన్ కాల్ తో మరమ్మత్తు పనులు

**- ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**- కృతజ్ఞతలు తెలుపుతున్న గ్రామ ప్రజలు**



**హనుమకొండ/మే 28(జర్నలిస్ట్ వార్త):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ, డివిజన్ దేవన్నపేట గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ముందు మిషన్ భగీరథ పైపులేన్ లీకేజీ అయ్యింది. ఈ క్రమంలో ప్రజలకు అందిస్తున్న శుద్ధికరించబడిన నీరు వృధా పోతుంది. ఇట్టి విషయమై గ్రామస్తులు డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. ఈ క్రమంలో బుధవారం ప్రజా సమస్యలపై స్పందించేందుకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తలపెట్టిన కార్యాచరణతో తక్షణమే మెషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ మరమ్మత్తు పనులు ప్రారంభమయ్యాయి. సమాచారం ఇవ్వగానే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మరమ్మత్తు పనులు చేయించి, నీరు వృధా కాకుండా జాగ్రత్త చర్యలు చేపట్టే విధంగా ఎమ్మెల్యే కృషి చేశారు. తక్షణమే మరమ్మత్తు పనులకు కృషి చేసిన ఎమ్మెల్యేకి ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో ప్రజలు ఏ విధమైన పనులున్నా డయల్ యువర్ ఎమ్మెల్యే నంబర్ కి ఫోన్ చేసి సమాచారం అందించి సమస్యలను పరిష్కరించుకోవాలి.

## హనుమకొండలో విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటుకు స్థల పరిశీలన

**-హనుమకొండ పబ్లిక్ గార్డెన్ సమీపంలోని ఆర్ అండ్ బి క్వార్టర్స్ స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



**హనుమకొండ/మే28(జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ లో విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటుకు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు. బుధవారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్ సమీపంలోని పాత ఆర్ అండ్ బీ క్వార్టర్స్ భవన సముదాయం ఆవరణలో ప్రతిపాదిత 33/11కె వి సబ్ స్టేషన్ ఏర్పాటు కు ఆర్ అండ్ బీ, విద్యుత్, రెవెన్యూ అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు. స్థల విస్తీర్ణం, భవన వివరాలను ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. స్థలానికి సంబంధించిన మ్యాపును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఎస్ఈ మధుసూదన్, డీఈ సాంబరెడ్డి, రెవెన్యూ, ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

# లాభసాటి వ్యాపార గ్రౌండింగ్ కు పటిష్ట కార్యాచరణ అమలు

**- డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క - లబ్ధిదారులకు వ్యాపార నైపుణ్యాల పై సంపూర్ణ శిక్షణ**

**- జూన్ 2 నాడు యువ వికాసం లబ్ధిదారులకు పోసిడింగ్స్ పంపిణీ**

**- రాజీవ్ యువ వికాసం అమలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన డిప్యూటీ సీఎం**





**వరంగల్/మే 28(జర్నలిస్ట్ వార్త):** రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లాభసాటి వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ జరిగేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం రాజీవ్ యువ వికాసం అమలు పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణారావు హైదరాబాద్ లోని సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి పాల్గొని, రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు సంబంధించి చేపట్టిన చర్యలను వివరించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వాలు కార్పొరేషన్ ద్వారా మొక్కుబడిగా పథకాలు అమలు చేశాయని, తమ ప్రభుత్వం లక్షలాది మంది యువతకు స్వయం ఉపాధి కల్పించాలని చిత్తశుద్ధితో రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తుందని అన్నారు. యువ వికాసం పథకం క్రింద వచ్చే సహాయంతో యువత వ్యాపారం చేసి లబ్ధి పొందాలని, 8 వేల కోట్ల రూపాయలతో దాదాపు 5 లక్షల మంది యువతకు ఉపాధి మార్గాలు చూపుతామని అన్నారు. ప్రభుత్వం పెట్టే ప్రతి పైసా పెట్టుబడి ఎలా పనిచేస్తుందో కలెక్టర్లు రెగ్యులర్ గా



మానిటరింగ్ చేయాలని, రాష్ట్ర జీడిపి వృద్ధి లో ఈ పథకం భాగస్వామ్యం కావాలని అన్నారు. మంజూరు చేసిన యూనిట్ల గ్రౌండింగ్ చేసిన తర్వాత వాటి పని తీరు పర్యవేక్షించేందుకు జిల్లాలో కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. మే 29, 30 తేదీలలో జరిగే ఇంచార్జి మంత్రి వర్యుల సమావేశాలలో రాజీవ్ యువ వికాసం పై చర్చించి తుది జాబితా ఆమోదం చేయాలని అన్నారు. జూన్ 2 నాడు రాష్ట్ర అవతరణ దినోత్సవ నాడు యువ వికాసం లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు.

**లబ్ధిదారులు ఆందోళన పడాల్సిన అవసరం లేదు**

బీసీ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, లబ్ధిదారుల ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసే లబ్ధిదారులకు పూర్తి అవగాహన కల్పించిన తర్వాత యూనిట్ గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రభుత్వం చేసే ఖర్చు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావాలని, ఒకే రకమైన యూనిట్లు గ్రౌండ్ కాకుండా చూడాలని అన్నారు. వాహనాలు, ట్రాలీలు, కిరాణా షాపు వంటి యూనిట్లు తక్కువగా గ్రౌండ్ చేయాలని అన్నారు.

**5 లక్షల మందికి రాజీవ్ యువ వికాస పథకం అమలు**

ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ 6250 కోట్ల సబ్సిడీ, 1667 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు మొత్తం దాదాపు 8 వేల కోట్ల రూపాయలతో 5 లక్షల మంది యువతకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వ అందించే సహాయంతో యువత స్వయం ఉపాధి పొందాలని, రాజీవ్ వివో వికాసం ద్వారా ఆర్థిక ప్రగతి జరగాలని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు యూనిట్ వారీగా గ్రౌండింగ్ చేయాలని సీఎస్ సూచించారు.ఒకే రకమైన యూనిట్ల మంజూరు కాకుండా జాగ్రత్తలు వహించాలని, మంజూరు చేసే యూనిట్ క్షేత్రస్థాయిలో విజయవంతం కావాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఎస్ సి కార్పొరేషన్ ఈ డి సురేష్, ఎల్ డి ఎం రాజు జిల్లా బిసి, మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్లు పుష్ప, రమేష్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల కళ్లుగప్పి రిమాండ్ ఖైదీ పరార్

జగిత్యాల,: పోలీసులను ఓ రిమాండ్ ఖైదీ బురిడీ కొట్టించాడు. కోర్టు ఆవరణలో కుటుంబసభ్యులతో మాట్లాడుతూనే.. పోలీసుల కండ్లుగప్పి పరారయ్యాడు. ఈ ఘటన జగిత్యాల జిల్లాలో చోటు చేసుకుంది. పరారీలో ఉన్న నిందితుడు కోసం పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. కుటుంబసభ్యులను వివరాలు అడిగి పలు ప్రాంతాల్లో వెతుకుతున్నారు. కస్టడీ నుంచి ఖైదీ తప్పించుకోవడం జగిత్యాల జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. జగిత్యాల సబ్ జైలులో పెగడపల్లి మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన జున్ను ప్రసాద్ రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. గల్ఫ్ పంపిస్తానని మోసం చేసిన కేసుల్లో అరెస్ట్ అయి జగిత్యాల సబ్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. ఇటీవలే అతడిపై కొడిమ్యాల పోలీస్ స్టేషన్‌లో మరో కేసు నమోదైంది. జగిత్యాల సబ్ జైలులో ఉన్న ప్రసాద్‌ను విచారణలో భాగంగా మంగళవారం కొడిమ్యాల పోలీసులు పీటీ-వారెంట్‌తో తీసుకెళ్లి జగిత్యాల కోర్టులో హాజరుపర్చారు. కేసు పరిశీలించిన మెజిస్ట్రేట్ నిందితుడు ప్రసాద్‌కు రిమాండ్ విధించారు.

-----

## వివాహేతర సంబంధంతో ఆత్మహత్య

గద్వాల,: వివాహేతర సంబంధం ఆత్మహత్యకు దారితీసింది. ఈ కారణంగా ఒకరు ఆత్మహత్య చేసుకోగా, మరొకరు ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతున్న సంఘటన జోగులాంబ గద్వాల్ జిల్లా రాజోలిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజోలికి చెందిన మహిళ (32)కు భర్త, కుమార్తె ఉన్నారు. ఇదే గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న పుల్లన్నతో మహిళకు వివాహేతర సంబంధం ఏర్పడింది. ఈ నెల 12న ఇద్దరూ గ్రామం విడిచి వెళ్లిపోయారు. ఈ ఘటనపై అప్పట్లో స్థానిక పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదైంది.కుమార్తెను చూడాలనిపించి మహిళ.. ఈనెల 25న గ్రామానికి వచ్చి ఇష్టపూర్వకంగానే అతనితో వెళ్లినట్లు- పోలీసుల ఎదుట చెప్పింది. దీంతో ఇద్దరినీ పోలీసులు ఇళ్లకు పంపించారు. ఈ క్రమంలో రెండు కుటుంబాల మధ్య గొడవలు జరగడంతో 27న పుల్లన్న ఎలుకల మందు తాగడంతో కర్నూలు ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. ఈ విషయం తెలియడం, మరో వైపు భర్త కూడా తీవ్రంగా బాధపడుతుండటంతో మనస్తాపానికి గురైన మహిళ.. ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు- ఎస్ఐ తెలిపారు.

-------

## మావోయిస్టుల పేరుతో బెదిరింపు లేఖ

### దండుగులను అరెస్ట్ చేసిన పోలీసులు

హైదరాబాద్,:మేడ్చల్ జిల్లాలోని షాపూర్‌నగర్‌లో మావోయిస్టు పేరుతో బెదిరింపు లేఖ కలకలం సృష్టించింది. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సోదరుడి కుటు-ంబాన్ని లేఖలో లక్ష్యంగా చేసుకున్నారు. రూ.50 లక్షలు ఇవ్వకపోతే కూన రవీందర్‌గౌడ్ కుమారుడు కూన రాఘవేందర్ గౌడ్‌ను చంపుతామని అందులో పేర్కొన్నారు. రెండు ఇళ్లను బాంబులతో పేల్చేస్తామని హెచ్చరించారు. గుర్తు తెలియని వ్యక్తి ఇంటి ముందు వస్తువులు ధ్వంసం చేసి అక్కడ లేఖను ఉంచారు. ఈ క్రమంలో జీడిమెట్ల పోలీసు స్టేషన్ పరిధిలో మావోయిస్టుల లేఖ కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ నెల 21న మావోయిస్టుల పేరుతో నిందితులు లేఖ రాశారు. వారిని కూన రాఘవేందర్‌గౌడ్ ఇంట్లో అద్దెకు ఉంటున్న రాజు, అతడి స్నేహితుడిగా గుర్తించారు. నిందితుల వద్ద నాటుబాంబులు, 3 సెల్‌ఫోన్లు, 2 బెదిరింపు లేఖలను స్వాధీనం చేసుకున్నారు. నాటుబాంబులను వారు విజయనగరంలో కొనుగోలు చేసినట్లు తెలిసింది. కారుపై ఎరుపు రంగు టవల్‌లో లేఖ పెట్టి వెళ్లిపోయారు. ఘటన ఈ నెల 21న జరిగినట్లు- రాఘవేందర్‌గౌడ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరాల్లో ఓ వ్యక్తి మాస్క్ ధరించి వచ్చినట్లు- గుర్తించారు. తాజాగా నిందితులను గుర్తించి అరెస్టు చేశారు.

# కాళేశ్వరంపై ఎన్‌డిఎస్‌ఎ నివేదిక కాంగ్రెస్, బిజెపిలకు చెంపపెట్టు

**క్రూరరాజకీయ అజెండాతోనేహస్తినలో నివేదిక తయారీ**

**కనీస పరీక్షలు చేయకుండా,శాస్త్రీయ డేటా లేకుండానివేదిక ఇవ్వడం ఏమిటి?**

**బిఆర్ఎస్‌ను బద్నాంచేయడానికే ఈ దుర్మార్గాలు**

**బిఆర్ఎస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ కెటిఆర్**



హైదరాబాద్ : కాళేశ్వ రం ప్రాజెక్టు ముమ్మాటికి చీప్ క్వాలిటీది కాదని, తెలంగాణ కాంగ్రెస్, బిజెపి చేస్తు న్న రాజకీయాలే చీప్ అని బిఆర్ఎస్ వ ర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించా రు. కనీస పరీక్షలు చేయకుండా, ఎలాంటి శాస్త్రీయ డేటాను సేకరించకుండానే తయారు చేసిన ఎన్‌డిఎస్‌ఎ రిపోర్ట్‌ను ప్రపంచ ప్రఖ్యాత నిర్మా ణ సంస్థ ఎల్ అండ్ టి తిరస్కరించడమే ఇందుకు సాక్ష్యమని ఒక ప్రకటనలో పే ర్కొన్నారు. బిఆర్ఎస్‌ను బద్నాం చేయడానికే కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, ఓ అశాస్త్రీయ నివేదికను ఇచ్చిందన్న నిజం మరోసారి ప్ర పంచానికి తెలిసిందని వ్యాఖ్యానించారు. నాడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో బిఆర్ఎస్‌పై బురదజల్లేందుకు కుట్రలు చేసిన కాంగ్రెస్ బిజెపి పార్టీలు..ఇటీవల బిఆర్ఎస్ రజతోత్సవ సభను దెబ్బతీయాలన్న కుతంత్రాలతోనే తుది నివేదిక పేరిట నయా డ్రామాకు తెరతీశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోతికి కొబ్బరిచిప్ప దొరికినట్టు ఆ తప్పుల తడక నివేదికతో కాంగ్రెస్,బిజెపిలు ప్రపంచంలోనే అతిపెద్ద బహుళ-దశల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రా జెక్ట్ కాళేశ్వరంపై అబద్దాలు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు.మేడిగడ్డ బ్యారేజీపై ఎన్‌డిఎస్‌ఎ ఇచ్చిన నివేదిక అంతా బూటకమని ఇప్పటిదాకా బిఆర్ఎస్ చెబుతున్న మాటే అక్షరాలా నిజమన్న సంగతి ఎల్ అండ్ టి తాజా నిర్ణయంతో మరోసారి ప్రజలకు తెలిసిందని అన్నారు. కేవలం ఓ నీచమైన ఊహ ఆధారంగా క్రూరమైన రాజకీయ ఎజెండాతో ఢిల్లీలోని కాంగ్రెస్,బిజెపి కేంద్ర కార్యాలయాల్లో ఆ రిపోర్ట్‌ను తయారుచేశారని ఆరోపించారు. ఎన్‌డిఎస్‌ఎ నివేదికను ఎన్‌డిఎ నివేదిక అని తాము పిలవడంలో ఎలాంటి తప్పు లేదని పేర్కొన్నా రు. ఇలాంటి పనికిరాని రిపోర్టును పట్టుకుని ఎన్‌డిఎస్‌ఎ నివేదికనే తమకు ప్రా మాణికమని ముఖ్యమంత్రి రేవంత్, రా ష్ట్ర ప్రభుత్వం చెప్పడం వారి అసమర్థత కు,చేతకానితనానికి, దివాలాకోరు విధా నాలకు నిదర్శనమని మండిపడ్డారు. కెసిఆర్‌కు పేరొస్తుందనే రాజకీయ దుగ్ధతోనే ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అయిన కాళేశ్వరంను పక్కనపెట్టి సిఎం రేవంత్ క్షమించరాని పాపం చేశారని విమర్శించారు. ముఖ్యమంత్రి నిర్వాకంతో ఏడాదిన్నరగా రాష్ట్రంలోని లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయి 500 మందికి పైగా అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



# అన్నారం షరీఫ్ దర్గాపై ఇంత నిర్లక్ష్యమా?

- **జరుగుతున్న అక్రమాలపై అధికారులు పట్టింపు చేయరు?**
- **నేరుగా స్థానికులు ఫిర్యాదు చేసిన పట్టించుకోరా?**
- **గత మూడు నెలలుగా కొనసాగుతున్న విచారణ పూర్తికాలేదా?**
- **ఎందుకు చర్యలు చేపట్టలేకపోతున్నారు?**
- **ఈ కుట్ర వెనకాల ఉన్నతాధికారుల అస్తమేమైనా ఉందా?**

**వరంగల్/మే 28(జర్నలిస్ట్ వార్త):** గత మూడు నెలల క్రితం వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ దర్గాలో ఓ విశేషమైన సంఘటన చోటు చేసుకుంది. భక్తులు దైవభక్తితో ఇచ్చిన తల వెంట్రుకలను పోగుచేసి, నిర్వాహకులు అధికారుల సమక్షంలో టెండర్ వేస్తారు. అలాంటిదేమీ లేకుండా నిబంధనలకు విరుద్ధంగా అధికారుల ప్రోత్సాహంతో కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా తల వెంట్రుకలను బదిలీ చేశారు. దాదాపు 60 లక్షల రూపాయల నష్టం దర్గాకు జరిగిందని, దర్గా వద్ద వక్ఫ్ బోర్డ్ నిబంధనలు ఏమాత్రం పాటించడం లేదని, అధికారులు, ఇతరులు కుమ్మక్కై దర్గా సొత్తును కాజేస్తున్నారని విసుగెత్తిన స్థానికులు వరంగల్ జిల్లా కలెక్టర్, హైదరాబాద్ లోని వక్ఫ్ బోర్డు సీఈఓ కు నేరుగా ఫిర్యాదు చేసిన సంఘటన ప్రజలకు తెలిసిందే. జరిగిన అక్రమ వ్యవహారంలో చేసిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు కొనసాగించి వరంగల్ జిల్లా కలెక్టర్ నివేదికను తయారుచేసి సంబంధిత శాఖకు సమర్పించారు. ఇలాంటి అక్రమ వ్యవహారాలపై సంబంధిత అధికారులే స్పందించి, తక్షణ చర్యలు తీసుకోవాల్సి ఉండగా చూసి చూడనట్లుగా అధికారులు వ్యవహరిస్తున్న తీరును విమర్శిస్తూ స్థానికులే నేరుగా ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అంటే మూడు నెలల క్రితం ప్రారంభించిన విచారణ ఇప్పటివరకు పూర్తికాలేదా? అంటూ అధికారుల తీరును ప్రజలు విమర్శిస్తున్నారు. సంబంధిత అధికారులు అందుబాటులో ఉన్నప్పటికీ ఎలాగూ పట్టింపు చేయనేలేదు. స్థానికులు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు ఎందుకు? జరిగిన అక్రమ వ్యవహారంలో వక్ఫ్ బోర్డు ఉన్నతాధికారుల హస్తం ఏమైనా ఉందా? అందువల్లే ఇప్పటివరకు చర్యలు తీసుకోలేక పోతున్నారా? ఇలా అనేక అనుమానాలు పర్వతగిరి మండల పరిధిలో రోజురోజుకు పునరావృతమౌతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోనున్నారా? వేచి చూడాల్సిందే మరి..



# కడపకు బయలుదేరిన తల్లాడ తెలుగు తమ్ముళ్లు

## ఘనంగా ఎన్టీఆర్102 జయంతి



**తల్లాడ/మే28(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం కేంద్రం నుంచి తెలుగుదేశం పార్టీ మహానాడు పండ్లకు కడపకు తల్లాడ మండల తెలుగు తమ్ముళ్లు భారీ సంఖ్యలో బయలు దేరి వెళ్లారు. ఈ సందర్భంగా సభ ప్రాంగణం వద్దాతెలుగుదేశం పార్టీ నాయకులు పోతురాజు కృష్ణ మాట్లాడుతూ మహానాడులో రెండో రోజు సభకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్టీఆర్ 102వ జయంతి సందర్భంగా, అన్న ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులర్పించి పూలమాల వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహానాడుకు ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలంగాణ లో తెలుగుదేశం పార్టీని అధికారం లోకి వచ్చే విదంగా తీసుకొచ్చే కృషి చేయాలని తెలుగు తమ్ముళ్లు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో, బొంతు శ్రీనివాసరావు , నార పోగు ప్రసాద్, నల్లమల రంజిత్, చిన్నబాబు, పగడాల నాగార్జున రెడ్డి, మాటూరు కృష్ణ, తాలూరి నాగభూషణం, కాసి మల్ల రాజు, కడప తెలుగుదేశం పార్టీ , మహానాడు పాల్గొన్నారు

# దాసరి శోభారాణికి నివాళులర్పించిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్





**తల్లాడ/మే28(జర్నలిస్ట్ వార్త):** సీనియర్ జర్నలిస్ట్ ఆంధ్రప్రభ రీజనల్ మేనేజర్ దాసరి శ్రీనివాసరావు సతీమణి శోభారాణి ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. హైదరాబాదులోని బంధువుల ఇంటికి వెళ్లిన శోభారాణి బైక్ పై వెళుతుండగా ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంపై నుండి కింద పడి పోవడంతో హుటా హుటీన హైదరాబాదులోని ఆసుపత్రికి తరలించారు. హాస్పటల్లో చికిత్స పొందుతూ అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో తుది శ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ బుధవారం తల్లాడ మండలంలోని మల్లారం గ్రామంలో శ్రీనివాస్ స్వగృహానికి చేరుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జర్నలిస్టు శ్రీనివాస్ ని పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఇటువంటి సమయంలోనే నిబ్బరం కలిగి ధైర్యంగా ఉండాలని, తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తంతమ చేశారు. ఈ కార్యక్రమంలో ఏనుగుల కిషోర్ , చలిగంటి సాయి, చలిగంటి మహేందర్, పగడాల వెంకటకృష్ణ, కుప్పాల నిర్మల రాజు, దుర్గదేవర అప్పారావు, చల్లా రామాంజనేయులు, దుగ్గిదేవర కృష్ణయ్య, తోట కృష్ణయ్య, తోట సైదులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన మంత్రి సీతక్క



**ములుగు/మే 28(జర్నలిస్ట్ వార్త):** ములుగు మంత్రి క్యాంప్ కార్యాలయంలో ముఖ్య మంత్రి సహాయం నిధి 24 లక్షల 53 వేల విలువ గల చెక్కులను బుధవారం రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందన్నారు. పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. పేద ప్రజలకు అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమని కొనియాడారు. ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొంది, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్న పేద ప్రజలకు ప్రభుత్వం నుండి సహాయం అందించడం జరుగుతుందన్నారు. పేదరికంలో ఉన్న కుటుంబాల వారికి అండగా ఉండేందుకు, హాస్పటల్ ఖర్చులో 70 శాతం రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు అందించడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ సతీమణి కాన్పు





**పాల్వంచ/మే28(జర్నలిస్ట్ వార్త):** పాల్వంచవైద్య ఆసుపత్రి లో బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్ సతీమణి శ్రద్ధ జీతేష్ వి పాటిల్ పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చారు. తల్లీ, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యంపై నమ్మకం పెంచాలని కలెక్టర్ దంపతులు తెలిపారు.

# శుభకార్యాలకు హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క





**ములుగు/మే 28(జర్నలిస్ట్ వార్త):** ములుగు జిల్లా పరిధిలో జరిగిన వివిధ శుభకార్యాలకు బుధవారం తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పంపు ఆపరేటర్ సత్యం కుమారుడి వివాహం, ములుగు మండలం ఇంచర్ల గ్రామానికి



చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దరుగుల రవి కూతురి సారి ఫంక్షన్, గోవిందరావుపేట మండలం పసర అన్నె బోయిన కేశవరావు కుమారుడి వివాహం, తాడ్వాయి మండలం కామారం గ్రామానికి చెందిన పాయం గోపాల్ కూతురి వివాహానికి హాజరై మంత్రి ఆశీర్వదించారు. వారి వెంట జిల్లాలోని కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం





## -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**చెన్నారావుపేట/మే28(జర్నలిస్ట్ వార్త):**కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యంమని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. బుధవారం చెన్నరావుపేట మహిళా సమాఖ్య సమావేశం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో నిర్వహించగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై. మహిళలకు రూ.12 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును మహిళా సంఘాల బాధ్యులకు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతగా భావించి అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మహిళ సమాఖ్యలకు 90 శాతం సబ్సిడీతో బస్సులను అందించి వాటిని ఆర్టీసీ లో పెట్టించి తద్వారా మహిళ సంఘాలు మరింత బలోపేతం చేస్తున్నామన్నారు.గత కాంగ్రెస్ ప్రభుత్వంతో పావలా వడ్డీతో రుణాలు అందించడం ప్రారంభించి మహిళల ఆర్థికాభివృద్ధికి నాంది పలికిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. త్వరలో మహిళా సంఘాలచే పెట్రోల్ బంక్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మహిళలు తీసుకున్న రుణాలతో స్వయం ఉపాధికి ఉపయోగించుకొని ఆర్థికంగా మరింత ఎదగాలని ఆకాంక్షించారు.





# సత్తుపల్లిల్లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు









**సత్తుపల్లి/మే28(జర్నలిస్ట్ వార్త):** ఎన్టీఆర్ జయంతి వేడుకలు పురస్కరించుకొని బుధవారం సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుగపురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగు వారి ఆరాధ్య దైవం, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు మాజీ ఉమ్మడిరాష్ట్రముఖ్యమంత్రిగా 'అన్న' నందమూరి తారక రామారావు గారి 102వ జయంతి సందర్భంగా అన్ని రాజకీయ పార్టీల నేతలు, ప్రజలు ఎన్టీఆర్ జయంతి వేడుకలు జరుపుకోవడం జరిగిందన్నారు. సత్తుపల్లి లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద సత్తుపల్లి ఎంఎల్ఏ డాక్టర్ మట్టా రాగమయి, కాంగ్రెస్ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు, తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఘనంగా జయంతి వేడుకలు జరుపుకోవడం జరిగింది. బీజేపీ నేతలు ఇవీ రమేష్,మిశ్రా, వీరంరాజు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి ఆ మహనీయుని జ్ఞాపకాలు ను తెలయజేస్తు నివాళి అర్పించారు. బి ఆర్ ఎస్ నాయకులు ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఘనంగా వేడుకలు జరుపుకోవడం జరిగింది. మహానేత ఎన్టీఆర్ జయంతి వేడుకలు అన్ని రాజకీయ పార్టీలు జరుపుకోవడం విశేషం. ఈ కార్యక్రమం లో విడివిడిగా అన్ని పార్టీల నేతలు కార్యకర్తలు,అభిమానులు పాల్గొని మహనీయుని మీద ఉన్న అభిమానం చాటుకోవడం, అతని జ్ఞాపకాల గుర్తు చేసుకొన్నారు.

# తెలుగు వారి కీర్తిని ప్రపంచ దేశాలకి చాటి చెప్పిన నేత ఎన్టీఆర్

## -తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పొట్రు రామారావు

**సత్తుపల్లి/మే 28(జర్నలిస్ట్ వార్త):** సినీ, రాజకీయ రంగాలలో తెలుగువారి కీర్తిని ప్రపంచ దేశాలకి సాటి చెప్పిన మహానేత నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పొట్రు రామారావు అన్నారు, బుధవారం నందమూరి తారక రామారావు 102. జయంతి వేడుకలను పురస్కరించుకొని సత్తుపల్లి పట్టణంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ఢిల్లీకి చాటి చెప్పిన నేత, తెలుగుదేశం పార్టీ స్థాపకులు సినీ రాజకీయ రంగాలలో తనదైన శైలి లో నూతన వరవడి సృష్టించి పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కృషిచేసిన ఎన్టీఆర్ సేవలు నిరంతరం ప్రజలు





స్మరిస్తుంటారని ఆయన కీర్తి ప్రతిష్టలు తెలుగు వారు ఉన్నంతకాలం నిలిచే ఉంటాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకురాలు పొట్రు సరస్వతి, సత్తుపల్లి పట్టణ, మండల టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# పశ్చిమ నియోజకవర్గంలో విద్య వ్యవస్థ పురోగతి సాధించింది

## - 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం జీఓ విడుదల

### - పదేళ్ల అభివృద్ధి..15 నెలల అభివృద్ధిపై చర్చకు సిద్ధమా? - సీఎం, డిప్యూటీ సీఎం రేవంత్ చిత్ర పటాలకు క్షీరాభిషేకం

**హనుమకొండ/మే 28(జర్నలిస్ట్ వార్త):** పశ్చిమ నియోజకవర్గంలోని విద్యావ్యవస్థ పురోగతి సాధించింది. విద్య అభివృద్ధికి 200 కోట్లతో జీఓ జారీ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క లకు ప్రజల పక్షాన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాన విద్యావ్యవస్థ పటిష్టంగా ఉన్న నగరంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు చేయడం ద్వారా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం విద్యా హబ్ గా మారనున్నదని ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా బడుగు బలహీన వర్గాలకు విద్యను అందించేందుకు 4000 కోట్లతో నిన్న 20 కొత్త ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హర్షం వ్యక్తంచేశారు. హనుమకొండ చరిత్రలో ఇది సువర్ణ అధ్యాయమని పేర్కొన్నారు. గతంలో జరగని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రజా ప్రభుత్వంలో జరుగుతున్నాయని అన్నారు. మెడికల్ హబ్, ఎడ్యుకేషన్ హబ్, ఆధ్యాత్మిక నగరంగా అభివృద్ధి చెందుతున్నదని చెప్పారు. చరిత్రలో ఎన్నడూ జరగని భద్రకాళీ అమ్మవారి మాడవీధులు, చెరువు ప్రక్షాళన పనులు జరుగుతున్నాయని అన్నారు. నిన్న ఒక్కరోజే పశ్చిమ నియోజవర్గానికి మరో రెండు కీలక అభివృద్ధి జీఓలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రానున్న రోజుల్లో మీడియా ముందుకు తీసుకువస్తానని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో భాగంగా నగరంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్న తరుణంలో కొన్ని చోట్ల ప్రజలకు కొద్దిపాటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. వారికి న్యాయం చేయాలని వారికి అండగా ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు. కొడిగుడ్డు మీద ఈకలు పీకే పనిలో ప్రతిపక్ష నాయకులు ఉన్నారని, చిన్న అంశాలను అభివృద్ధి ఆటంకులుగా ఉంటున్నారని మండిపడ్డారు. గతంలో మీ హయాంలో రహదారి, చిరు వ్యాపారుల కోసం షట్టర్ ఏర్పాటు చేసి, కేవలం తమ బినామీలకు ఇచ్చుకున్నది వాస్తవం కదా అని ప్రశ్నించారు. రోడ్డు వెడల్పు కార్యక్రమంలో నష్టపోతున్న చిరు వ్యాపారాలకు వేజ్ అండ్ నాన్వెజ్ కాంప్లెక్స్ లో అవకాశాలు కల్పిస్తానని మీడియా ముఖంగా భరోసా కల్పించారు. తమ రాజకీయ జీవితంలో ప్రజలు 10 ఏళ్ళు పట్టం కడితే కనీస అభివృద్ధి చేయని వారంతా నేడు ప్రజలు తమ పార్టీని ఆశీర్వదించి అందలం ఎక్కిస్తే వారు చేస్తున్న అభివృద్ధిని ప్రశంసించకపోయిన పర్వాలేదు కానీ విమర్శలు, ఖండించడం లాంటివి చేయొద్దని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఏ జిల్లాకు రాలేని నిధులను ఇక్కడకు తెచ్చుకుంటూ, ఒక్కొక్కటిగా అభివృద్ధి చేసుకుంటున్నామని 15 నెలల్లో జరిగిన ప్రతి కార్యక్రమంపై క్యాలెండర్ విడుదల చేస్తానని అన్నారు. తమకు చిత్తశుద్ధి ఉంటే చర్చకి సిద్ధమాని సవాల్ విసిరారు. తనస్థాయి కాదని గతంలో ప్రగల్భాలు పలికిన నేతలారా ఇప్పుడు ఎమ్మెల్యేగా ప్రజల సహకారంతో గెలిచి తమకంటే మేలైన పాలన అందిస్తూ అభివృద్ధి చేస్తున్నాము చూడండి అన్నారు. అనంతరం స్థానిక నేతలతో కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సమావేశంలో పీసీసీ సభ్యులు ఈవి శ్రీనివాస్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజిజ్ ఖాన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా అధ్యక్షులు బంక సరళ యాదవ్, జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు రామకృష్ణ, బ్లాక్ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, సంపత్ యాదవ్, అంబేద్కర్ రాజు కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, అధ్యక్షులు, అభిమానులు పాల్గొన్నారు.





## తెలుగువారి ఆరాధ్య దైవం అన్న నందమూరి



**వేంసూర్/మే28(జర్నలిస్ట్ వార్త):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, తెలుగువారి ఆరాధ్య దైవం అన్న నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం నాయకులు బొంతు భాస్కరరావు, బిట్ర మధు అన్నారు. బుధవారం వేంసూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన వేంసూరుతో పాటు లింగపాలెం, భీమవరం, మర్లపాడు, కందుకూరు, భరణి పాడు, అడసర్లపాడు ,కేజీ మల్లెలతో పాటు మిగిలిన గ్రామాల్లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఎన్టీఆర్ విగ్రహాలకు, చిత్రపటానలకి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి భీమవరంలో ఉపాధి హామీ కూలీలకు బిస్కెట్లు, స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో షేక్ బోలా, జాబిశెట్టి వెంకట్, మోరంపూడి రవి, సుబ్బారావు, నాని, వంట రాంబాబు, అక్కినేని భాస్కర్ రావు ,వడ్లమూడి వేణు, కారుమంచి శ్రీనివాసరావు, సత్యనారాయణరెడ్డి, శ్రీకాంత్ రామ్మోహన్ రెడ్డి, బొంతు రవి, మురళి రెడ్డి తోపాటు నందమూరి అభిమానులు, తెలుగుదేశం కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు





**చెన్నారావుపేట/మే28(జర్నలిస్ట్ వార్త):** తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102 వ జయంతి సందర్భంగా బుధవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో తిమ్మరాయ న్ పాడు గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ చేసిన సేవలు తెలుగువారు ఎప్పుడు మర్చిపోలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో కిరణ్, తంబి, బోర్టర్, శౌరి రాజు, జేయుడు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు





**ఖమ్మం/మే28(జర్నలిస్ట్ వార్త):** తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102 వ జయంతి సందర్భంగా బుధవారం టిఎన్టియుసి ఆధ్వర్యంలో ఖమ్మం ఎన్టీఆర్ సర్కిల్ లో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఖమ్మం జిల్లా కార్యాలయంలోని ఎన్.టీ.ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి టిఎన్టియుసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి భాస్కరరావు, ఘర్ రవీందర్, ఆటో శ్రీనివాస్, ఉయ్యూరు లక్ష్మయ్య చౌదరి, చావా రామారావు, లింగయ్య, పొదిల భూపతి, బుడిగే శ్రీను, నల్లమోతు సత్యనారాయణ, అబ్దుల్ మజీద్, ఓర్సు కృష్ణ, జైరాం, రామయ్యా తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ విద్యార్థుల పట్ల తీరని వివక్షత

- ఎస్సీ గురుకులాల సెక్రటరీని సస్పెండ్ చేయాలి
- ఎస్సీ గురుకులాలు, కళాశాలలు కొనసాగించాలి
- ఉన్న ఫలానా మూసివేస్తే విద్యార్థులు ఎక్కడికి వెళ్లాలి?
- ఈ విద్యా సంవత్సరం ఏమైపోవాలి?
- ప్రభుత్వం వెంటనే స్పందించి నిర్ణయం తీసుకోవాలి
- లేనియెడల నిరుపేద దళిత కుటుంబాలను ఐచర్ చేసుకోవడం ఖాయం
- రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతాం
- సిపిఐ ఎంఎల్ లిబరేషన్ భూపాలపల్లి జిల్లా సెక్రెటరీ మారేపల్లి మల్లేష్



**చిట్యాల/మే 28(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రవ్యాప్తంగా సాంఘిక సంక్షేమ గురుకులాలు, జూనియర్ కళాశాలలు మూసివేయడానికి కుట్రలు జరుగుతున్నాయని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ భూపాలపల్లి జిల్లా సెక్రెటరీ మారేపల్లి మల్లేష్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత తీసుకువస్తూ, ఎస్సి విద్యార్థుల పట్ల వివక్షత చూపుతున్న సాంఘిక సంక్షేమ గురుకులాల కార్యదర్శిని తక్షణమే విధుల నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఎస్సీ, ఎస్సీ విద్యార్థుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుంటే, సాంఘిక సంక్షేమ గురుకులాల కార్యదర్శి జోగులాంబ గద్వాల్, కరీంనగర్, చొప్పదండి, ఖమ్మం, మహబూబాద్, సిద్దిపేట, సంగారెడ్డి, కామారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి, జనగాం, మేడ్చల్, మల్కాజిగిరి మొత్తం 12 జిల్లాల ఎస్సీ గురుకులాలు, కళాశాలలను సరిపడా విద్యార్థులు లేరని సాకులతో మూసివేయడం దారుణమని అన్నారు. విషయం సీఎం రేవంత్ రెడ్డి, చీఫ్ సెక్రటరీ గురుకుల మంత్రి పొన్నం ప్రభాకర్ లకు టెట్ ద్వారా తెలియజేయడం 2025 విద్య సంవత్సరంలో అక్కడ చదువుతున్న విద్యార్థులు ఎక్కడికి పోవాలని ప్రశ్నించారు. కార్యదర్శి నిర్ణయం పట్ల దళిత విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని వాపోయారు. ఒకే కాలేజీలో 2 కోర్సుల చొప్పున ఇంటర్ ప్రాథమిక సంవత్సరంలో 120 ద్వితీయ సంవత్సరంలో 120 మంది మొత్తం 240 సీట్లు ఉంటాయన్నారు. 12 గురుకులాల్లో జూనియర్ కళాశాలలు మూసివేయడం వల్ల సీట్లు రద్దు అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల నిరుపేద దళిత విద్యార్థులు గురుకుల విద్యను కోల్పోతారని అభిప్రాయపడ్డారు. కార్యదర్శి చేస్తున్న రాజమాత శాసనాన్ని గమనించి సీఎం స్పందించాలన్నారు. ఎస్సి విద్యార్థులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేనియెడల నిరుపేద వర్గాలకు చెందిన దళిత కుటుంబాలను ఐక్యం చేసుకొని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేశారు.

# మీసేవా కేంద్రాలు అధిక రుసుములు వసూలు చేయకూడదు

### - వరంగల్ ఈ జిల్లా మేనేజర్ రాజ్ కుమార్



**వరంగల్/మే 28(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదేశాల మేరకు వరంగల్, ఖిలావరంగల్ మండలాల్లోని మీసేవా కేంద్రాలను బుధవారం ఈ జిల్లా మేనేజర్ రాజ్ కుమార్ ఆకస్మికంగా సందర్శించారు. మీసేవా కేంద్రాల ద్వారా నిర్వహించే కార్యకలాపాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీసేవ కేంద్రాలు పారదర్శకంగా పని చేయాలన్నారు. మీసేవ కేంద్రాలు నిబంధనలు అతిక్రమించి అధికంగా వసూళ్లకు, అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మీసేవా కేంద్రాలలో పౌరులకు స్పష్టంగా కనిపించేలా పౌర సేవల చార్ట్‌ను స్థానిక తహశీల్దార్, ఈ జిల్లా మేనేజర్, సంప్రదింపు వివరాలను ప్రదర్శించాలని తెలిపారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలని, అనధికార ప్రదేశాలలో మీసేవా కేంద్రాలను నడపవద్దని ఆదేశించారు. వారి వెంట మీసేవ కేంద్రాల నిర్వాహకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులను చంపి సంబరాలా?

### -ఆపరేషన్ కగార్ ఘటనల అన్నింటిపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టాలి
### -ఎన్ కౌంటర్ లను సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించాలి -సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు.

**జనగామ/మే28(జర్నలిస్ట్ వార్త):** ఛత్తీస్ ఘడ్ ఎన్ కౌంటర్ లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు పలువురు మావోయిస్టుల ఎన్ కౌంటర్ లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జనగామలోని సిపిఐ జిల్లా కార్యాలయం గబ్బెట గోపాల్ రెడ్డి భవన్ లో సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కె.యాదగిరి అధ్యక్షత వహించగా శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎన్ కౌంటర్ లపై న్యాయ విచారణ కు ఒకవేళ కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకపోతే సుప్రీంకోర్టు ఈ కేసును సుమోటోగా స్వీకరించి న్యాయ విచారణకు ఆదేశించాలన్నారు. సిపిఐ మావోయిస్టు కేంద్ర కార్యదర్శి నంబాల ఎన్ కౌంటర్ పై అనేక సందేహాలు వ్యక్తం అవుతున్నాయని, ఈ వయసులో అడివిలో ఉన్నారా? లేదా తీసుకెళ్లి అక్కడ మట్టుపెట్టారా అనే కథనాలు వస్తున్నాయన్నారు. దీంతోపాటు గత కొంతకాలంగా జరుగుతున్న మావోయిస్టుల, ఆదివాసీల ఎన్ కౌంటర్ల పై కూడా విచారణలో చేర్చాలని, ఆపరేషన్ కగార్ మొదలైన నాటి నుండి ఇప్పటివరకు జరిగిన విచారణ అంశంలో చేర్చాలని కోరారు. మొన్నటి ఘటనపై ప్రధాని మోడీ, కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా శత్రుదేశంపై విజయం సాధించిన రీతిలో స్పందించడం విచారకరమని తెలిపారు. స్థానిక ప్రజల హక్కులు, వనరుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్న వారిని ఏకపక్షంగా ఎన్ కౌంటర్ చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఇది శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యగా చూడాలని అన్నారు. 2026 మార్చి 31 వరకు నక్సలైట్లను అంతమొందిస్తామని లక్ష్యంగా పెట్టుకుని మరీ ఎన్ కౌంటర్లు చేస్తుండడం, మరోపక్క తాము శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టులు ప్రకటిస్తున్నప్పటికీ పట్టించుకోకపోవడం ద్వారా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ఎన్ కౌంటర్లకు పాల్పడుతున్న విషయం స్పష్టమవుతుందన్నారు. ఇది ప్రజల ప్రజాస్వామిక హక్కులకు విఘాతం కలిగించే అంశమని, వీటన్నింటినీ పరిగణలోకి తీసుకొని సుప్రీంకోర్టు న్యాయ విచారణ చేపట్టవలసిన అవసరం ఉందని శ్రీనివాస్ రావు తెలిపారు.



### జూన్ 3,4 తేదీలలో నర్మెట లో సిపిఐ జనగామ జిల్లా మహాసభ లను విజయవంతం చేయండి
### సీపీఐ జనగామ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి

జూన్ 3, 4 తేదీల్లో నర్మెటలో సీపీఐ జనగాం జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి తెలిపారు. జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు పాతూరి సుగుణమ్మ, జిల్లా సహాయ కార్యదర్శులు ఆది సాయన్న, ఆకుల శ్రీనివాస్, నాయకులు చామకుర యాకుబ్, కె.యాదగిరి, చొప్పరి సోమయ్య, జువారి రమేష్, రావుల సదానందం, యూసుఫ్,తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను త్వరగా పూర్తి చేయాలి

### -వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**పర్వతగిర/మే28(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం సందర్శించారు. రైతులతో మాట్లాడి వరిధాన్యం తడిస్తే ఇబ్బందులు కాకుండా పలు అంశాలపై సలహాలు, సూచనలు అందించారు. హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేయించి రైతులతో మాట్లాడించారు. రైతుల సమస్యలపై సావధానంగా విని వారికి పరిష్కారాలను సూచించారు. ధాన్యం కొనుగోలను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంకటస్వామి, ఏపీఎం కృష్ణమూర్తి, అధికారులు పాల్గొన్నారు.

# యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

### - డాక్టర్ ఉషారాణి



**రాయపర్తి/మే28(జర్నలిస్ట్ వార్త):**యోగ సాధన తో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఆయుష్ మండల వైద్యాధికారి డా ఉషారాణి అన్నారు.బుధవారం యోగా దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆయుష్ విభాగం నేతృత్వంలో ప్రభుత్వ ఆయుష్ డిస్పెన్సరీ రాయపర్తి,సన్నూరు గ్రామాల ఆద్వర్యంలో మండల కేంద్రంలో డాక్టర్ రవికుమార్ తో కలిసి ఔషద మొక్కలను నాటారు.ఈ కార్యక్రమములో సిబ్బంది శ్రీలక్ష్మి,విష్ణు,కల్పన తదితరులు పాల్గొన్నారు

# ధ్వజస్తంభ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి/మే28(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని ఆరెగూడెం గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో నూతన ధ్వజస్తంభ వేడుకలో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ఆంజనేయ స్వామి కి ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,టి కృష్ణమాచార్యులు,ఆకుల సురేందర్ రావు,మాచర్ల ప్రభాకర్,భూక్యా సమ్మయ్య,ముద్రబోయిన వెంకటేశ్వర్లు,పెండ్లి మహేందర్ రెడ్డి, ఉల్లెంగుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ నూతన ఎస్సైగా ఎన్. వెంకటకృష్ణ

**తల్లాడ/మే28(జర్నలిస్ట్ వార్త):**



తల్లాడ మండలం పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్సైగా ఖమ్మం సిసిఎస్ లో విధులు నిర్వహిస్తున్న ఎన్.వెంకటకృష్ణ ను నియమిస్తూ ఖమ్మం సిపి సునీల్ దత్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై బి.కొండలరావును సాధారణ బదిలీలో భాగంగా ఇక్కడ నుంచి ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు. బుధవారం తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ మాట్లాడుతూ చట్ట వ్యతిరేక పనులు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఎవరైనా అనుమానస్పదంగా కనిపిస్తే తనకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# నూతన నిర్మాణం లో దర్వాజ ప్రతిష్టాపన



**నర్సంపేట/మే28(జర్నలిస్ట్ వార్త):** నర్సంపేట నియోజకవర్గం ద్వారక పేట గ్రామంలో బుధవారం మోతె శివునిట్లా గోత్ర వంశస్థులు మోతె తిరుపతిరెడ్డి, సంపత్ రెడ్డి తండ్రి సత్తిరెడ్డిల ఆధ్వర్యంలో మారెమ్మ తల్లి నూతన గుడి నిర్మాణంలో రాతి తో చెక్కబడిన దర్వాజా ప్రతిష్టాపన చేశారు. గత 100 సంవత్సరాల పూర్వం మోతె వంశస్థులచే నిర్మించబడిన గుడిలో మారెమ్మ తల్లి విగ్రహానికి నూతన వస్త్రాలు పసుపు కుంకుమ పూలు జ్యోతులు నైవేద్యం సమర్పించగా పూజలు నిర్వహించారు. నూతన గుడి అభివృద్ధి లో భాగంగా రాతితో చెక్కబడిన దర్వాజాకు ఘనంగా టెంకాయలు పూజలు నిర్వహించగా మోతె వంశస్థులు ప్రతిష్టాపన చేశారు.ఈ కార్యక్రమంలో మోతె సౌందర్య నరసింహారెడ్డి, మోతె నవలోక సంపత్ రెడ్డి తండ్రి సత్తిరెడ్డి, మోతె అరుణ దేవి తిరుపతి రెడ్డి, మోతె హైమా ఇంద్రసేనారెడ్డి మోతె సవిత భూపాల్ రెడ్డి మోతె నీరజా నరేందర్ రెడ్డి, మోతె మౌనిక రాజా శేఖర్ రెడ్డి మోతె శిరీష వేణు ప్రసాద్ రెడ్డి మోతె డాక్టర్ నవత కిరణ్ రెడ్డి పూజారి ఆరుట్ల శ్రీధర్ ఆచార్యులు బందేల రామస్వామి గ్రామస్తులు గంధం నరేందర్ గుప్తా చెరుకుపెల్లి గోపాల్ రెడ్డి మొట్ల రాజిరెడ్డి గోగుల ప్రతాపరెడ్డి పున్నం నారాయణరెడ్డి హైమావతి సబిత అరుణ జమున శిరీష మౌనిక మనస్వి శివాని పద్మజా అనిత నర్మదా లావణ్య లక్ష్మి కందుకూరి వెంకటేశ్వర్లు గోపగాని వెంకన్న గౌడ్ వరంగంటి సదానందం మధు కమలాకర్ చంద్రమౌళి గ్రామ భక్తులు తదితర పాల్గొన్నారు.

### స్వర్ణ భారతి మండల సమాఖ్య

# 15వ వార్షిక మహాసభ



**రాయపర్తి/మే28(జర్నలిస్ట్ వార్త):**



మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో సమాఖ్య అధ్యక్షురాలు తాళ్లపల్లి అమరావతి అధ్యక్షతన స్వర్ణ భారతి మండల సమాఖ్య 15 వ వార్షిక మహసభను బుధవారం నిర్వహించారు.ఈ సమావేశంలో మండల సమాఖ్య ప్రగతి నివేదిక,ఆర్థిక నివేదికలు సమర్పించారు.ఈ సందర్భంగా ఎంపీఎం కిరణ్ కుమార్ మాట్లాడుతూ మహిళలు ఆర్దికంగా అభివృద్ధి చెందాలని అన్నారు.మహిళ సంఘాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.2024 -25 సంవత్సరానికి గాను మండల సమాఖ్య కు మూడు లక్షల ఇరవై వేల రూపాయలు లాభం రావడం జరిగిందని అన్నారు. స్నేహ సంఘాలు, ఇన్సూరెన్స్ పథకాలు, బ్యాంకు లింకేజ్, ఇన్స్టిట్యూషన్ బిల్డింగ్, వ్యవసాయం,వ్యవసాయతర కార్యక్రమాలపై చర్చించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీసీలు దేవేంద్ర, అనిత, పావని, వినోద, యాదగిరి, మండల సమాఖ్య పాలకవర్గం అభేద, మమత, అకౌంటెంట్ శైలజ, ఆపరేటర్ శారద, ఎఫ్ పి సి చైర్మన్ మమత, వివో ఏలు, వివో అధ్యక్షురాలు, కార్యదర్శులు పాల్గొన్నారు

# పర్వతగిరి లో దొంగ నోట్ల కలకలం

### -దొంగనోట్లతో మద్యం కొన్న కేటుగాళ్లు
### -బ్యాంకులో డిపాజిట్ చేస్తుండగా వెలుగు చూసిన వైనం



**పర్వతగిరి/మే28(జర్నలిస్ట్ వార్త):** పర్వతగిరిలో దొంగ నోట్ల కలకలం రేగింది. మండల కేంద్రంలోని వైన్ షాప్ లో దొంగ నోట్లతో కొందరు కేటుగాళ్లు మద్యం కొన్నారు. నోట్లను షాప్ వారు పెద్దగా పరిశీలించకుండా మద్యం విక్రయించారు. కాగా, ఆ డబ్బులను బ్యాంకులో డిపాజిట్ చేసేందుకు వెళ్లడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. పూర్తి వివరాల్లోకి వెళితే... మండల కేంద్రంలోని దుర్గా వైన్స్ లో మంగళవారం జరిగిన వ్యాపారంలో భాగంగా గుర్తు తెలియని వ్యక్తులు దొంగ నోట్లతో మద్యం కొనుగోలు చేశారు. గిరాకీ హడావిడిలో షాప్ నిర్వాహకులు నోట్లను పెద్దగా గమనించలేదు. ఈ క్రమంలో బుధవారం ఉదయం డబ్బులను బ్యాంకులో డిపాజిట్ చేయడానికి వెళ్ళగా బ్యాంకు సిబ్బంది దొంగ నోట్లు గమనించారు. ఒక 500 రూపాయల నోటు తో పాటు రెండు వంద రూపాయల నోట్లు గమనించి దొంగ నోట్లు గా తేల్చారు. దీంతో షాపు నిర్వాహకులు లబోదిబోమంటున్నారు. ఆయా షాపుల నిర్వాహకులు నోట్లను ఒకటికి రెండుసార్లు జాగ్రత్తగా గమనించి తీసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు.

# మహిళల హక్కు చట్టాలపై అవగాహన



**పర్వతగిరి/మే28(జర్నలిస్ట్ వార్త):** మహిళల హక్కు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని లీగల్ కౌన్సిలర్ శోభరాణి కేస్ వర్కర్ తిరుమల అన్నారు. బుధవారం మదర్ థెరిస్సా మండల మండల సమాఖ్య కార్యాలయం లో సఖి సెంటర్ వరంగల్ వారు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా సఖి సెంటర్ లీగల్ కౌన్సిలర్ శోభరాణి కేస్ వర్కర్ తిరుమల మాట్లాడారు. మహిళా, శిశు, దివ్యాంగుల,వయోవృద్ధులశాఖ,సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ సంస్థ అధ్వర్యంలో సఖి సెంటర్ పనిచేస్తాయన్నారు , మహిళలకు, పిల్లలకు అందించే సేవలు వివరిస్తూ మహిళల, బాలికల రక్షణ, భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సఖి సెంటర్లను నడిపిస్తున్నాయని తద్వారా బాధిత మహిళలకు కౌన్సిలింగ్ పోలీస్, సహాయము, న్యాయ సహాయము, వైద్య సహాయము, తాత్కాలిక వసతి వంటి సేవలను ఉచితంగా 24 గంటలు అందుబాటులో ఉంటూ అందిస్తామని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు రాలేని మహిళలు మహిళ హెల్ప్ లైన్ 181 కాల్ చేసినట్లయితే రెస్క్యూ చేయడం జరుగుతుందని తెలిపారు. వృద్ధులకి సమస్య ఉన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 14567 కి, పిల్లలకు సమస్యలు ఎదురైతే 1098 కి ఫోన్ చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీపీఎం భవానీ ఏపీఎం కృష్ణ మూర్తి,మండల సమాక్య కార్యాలయ సిబ్బంధి, వివోఏ ఉమెన్ హబ్ కోఆర్డినేటర్ పావని తదితరులు పాల్గొనన్నారు.

# రైతుపై దాడి చేసిన ఘటనలో వివరణ

**పర్వతగిరి/మే28(జర్నలిస్ట్ వార్త):** రైతుపై విచక్షణా రహితంగా దాడి చేసి కాలు విరగడానికి కారణం అయిన పర్వతగిరి ఎస్సై ప్రవీణ్ కుమార్ ఉన్నతాధికారులకు వివరణ ఇచ్చినట్టు సమాచారం. ఘటనపై పలు పత్రికల్లో వార్త కథనాలు వెలువడంతో పోలీసు ఉన్నతాధికారులు సీరియస్గా తీసుకొని జరిగిన సంఘటనపై వివరణ ఇవ్వాలని ఆదేశించారు. దీంతో ఘటనపై అధికారుల సమక్షంలో వివరణ ఇచ్చినట్లు సమాచారం. కాగా, అంతకుముందే వారం రోజులపాటు సెలవు పెట్టుకున్న ఎస్ఐకి ఉన్నతాధికారులు సెలవులను రద్దు చేసినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం.

# ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలి

- ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు జరగాలి
- అనవసరమైన శస్త్ర చికిత్సలు చేయకూడదు
- వ్యాధి నిరోధక టీకాలు అందించాలి
- సాధారణ ప్రసవాలు జరిగేలా ప్రోత్సహించాలి
- ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో పర్యటన
- వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి





**వరంగల్/మే 28(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లా పరిధిలోని మండలాల వారీగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను మంగళవారం వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆకస్మికంగా పర్యటించారు. కాపులకనపర్తి, సంగెం మండలం వసంతపురం గ్రామాల్లో పర్యటించారు. వైద్యాధికారులను, వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవలు, సమయపాలనపై వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని, మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలాన్నారు. అనవసరమైన శస్త్రచికిత్సలు చేయకుండా, సాధారణ ప్రసవాలు జరిగేలా ప్రోత్సహించాలని సూచించారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి, తగిన వైద్య సేవలు అందించాలని కోరారు. క్యాన్సర్, పాలియాటివ్ కేర్ సర్వేలో గుర్తించిన వారికి సేవలు అందించాలన్నారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ, ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని తెలిపారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించి, తగు చికిత్సలు తీసుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె దవఖానాలు ప్రజల ఆరోగ్య అవసరాల కొరకే నిర్మించినట్లు పేర్కొన్నారు. అందువల్ల సిబ్బంది సమయపాలన పాటించి, ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని చెప్పారు. వైద్యాధికారులు, సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవలు, సిబ్బంది విధుల పట్ల సూచనలు చేశారు. సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎండలు, వర్షం తీవ్రత ఎక్కువగా ఉన్న క్రమంలో కాలానుగుణంగా వచ్చే ఆరోగ్య సమస్యలు నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, అంటువ్యాధులు, వడదెబ్బ పట్ల ప్రజలలో అవగాహన కల్పించాలని సూచించారు. వారి వెంట డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కొమురయ్య, డాక్టర్ మోహన్ సింగ్, స్థానిక పల్లె దవఖాన డాక్టర్లు, సీసీ నాగరాజు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఆకట్టుకుంటున్న ‘మిరాయ్’ టీజర్

కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తేజ సజ్జ, మంచు మనోజ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ‘మిరాయ్’. తాజాగా ఈ చిత్రం టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ‘జరగబోయేది మారణహోమం శిథిలం కాబోతుంది అశోకుడి ఆశయం’ అంటూ మొదలైన టీజర్ ఆసక్తిగా సాగింది. నాలుగు పుస్తకాలు, వంద ప్రశ్నలు, ఒక కర్ర అంటూ తేజ సజ్జ చెప్పిన డైలాగ్ ఆకట్టుకుంది. మంచుకొండల్లో పెద్ద పక్షి నుంచి తప్పించుకుంటూ వెళ్లడం, రైలుపై నుంచి పరుగులు పెడుతూ చేసే సాహస సన్నివేశాలు బాగున్నాయి. విజువల్ ఎఫెక్ట్స్ మూవీపై అంచనాలు పెంచాయి. మొత్తంగా ఈ టీజర్ మాత్రం ఊహించని రీతిలో ఉందని చెప్పాలి. ఒక్క మాటలో చెప్పాలంటే మరో ప్రపంచంలోకి తీసుకెళ్లేలా ఉన్నారని చెప్పవచ్చు. అలాగే పాన్ ఇండియా లెవెల్లో దుమ్ము లేపేలా ఈ టీజర్ కనిపిస్తుంది. నెగిటివ్ షేడ్ లో మంచు మనోజ్ ఆశ్చర్యపరిస్తే, తేజ సజ్జ హను మాన్ తర్వాత మరోసారి మంచి సినిమా ఎంచుకున్నట్లు కనిపిస్తోంది. ఈ విజువల్ వండర్ సెప్టెంబర్ 5న విడుదల కానుంది.

# ‘హరిహర వీరమల్లు’ నుంచి ‘తార తార’ సాంగ్ వచ్చేసింది

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన తాజా చిత్రం ‘హరిహర వీరమల్లు’. ఈ పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచరస్ నుంచి మరో పాటను మేకర్స్ రిలీజ్ చేశారు. ఇప్పటికే విడుదలైన ‘మాట వినాలి’, ‘కొల్లగొట్టినాదిరో’, ‘అసుర హననం’ సాంగ్స్ శ్రోతులను ఆకట్టుకున్నాయి. తాజాగా హీరోయిన్ నిధి అగర్వాల్ సాంగ్ రిలీజ్ చేశారు. ‘తార తార నా కళ్లు.. వెన్నెల పూత నా ఒళ్లు’ అంటూ సాగే ఈ పాటకు శ్రీహర్ష లిరిక్స్ అందించగా… లిప్సిక, ఆదిత్య అయ్యంగార్ ఆలపించారు. నిధి అగర్వాల్ తన అందాలతో ఆకట్టుకుంది. ఈ మూవీని రెండు పార్టులుగా తెరకెక్కించనుండగా.. ఫస్ట్ పార్ట్ ‘హరిహర వీరమల్లు: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్’ పేరుతో జూన్ 12న వరల్డ్‌వైడ్‌గా రిలీజ్ కానుంది. పవన్ సరసన హీరోయిన్‌గా నిధి అగర్వాల్ నటించగా.. అనుపమ్ ఖేర్, బాబీ డియోల్, నోరాహి ఫతేహి, విక్రమ్ జీత్, జిషుసేన్ గుప్తా, సునీల్, నాజర్, కబీర్ సింగ్, సుబ్బరాజు తదితరులు ఇతర కీలక పాత్రలు పోషించారు. ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ఎ.దయాకర్‌రావు మూవీని నిర్మిస్తున్నారు. క్రిష్ జాగర్లమూడి, జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఎం.ఎం.కీరవాణి బాణీలు అందించారు.




# ముంబయిలో ‘ఓజీ’

## స్టైలిష్ లుక్‌లో పవన్..

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ప్రస్తుతం జెట్ స్పీడ్‌తో తాను ఒప్పుకున్న సినిమాలను పూర్తి చేస్తూ బిజీ బిజీగా గడుపుతున్నారు. ఇందులో భాగంగానే ఒక్కో సినిమాను పూర్తి చేసే పనిలో ఉన్నారు. ఇప్పటికే ‘హరిహర వీరమల్లు’ షూటింగ్‌ను పూర్తి చేశారు. ఈ మూవీ అన్ని పనులు పూర్తి చేసుకుని జూన్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక మరో మోస్ట్ అవైటెడ్ ఫిల్మ్ ‘ఓజీ’. ఇందులో పవన్ పవర్ ఫుల్ గ్యాంగ్ స్టర్ పాత్రలో కనిపిస్తుండటంతో అభిమానులు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ఇక ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్లు, వీడియో సాంగ్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ‘అలాంటోడు మళ్లీ వస్తున్నాడంటే’ అంటూ సాగే పాటకు విపరీతమైన క్రేజ్ వచ్చింది. ఇక ఈ మూవీ షూటింగ్ విషయానికి వస్తే.. ప్రస్తుతం ‘ఓజీ’ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇది చివరి దశకు చేరుకుంది. కొన్ని సన్నివేశాలు పవన్ పై చిత్రీకరించి షూటింగ్‌ను క్లోజ్ చేయనున్నారు. ఇందులో భాగంగానే తాజా షూటింగ్‌లో పవన్ పాల్గొన్నారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో జరుగుతోంది. దీంతో ముంబయి వీధుల్లో పవన్ సందడి చేశారు. గ్యాంగ్ స్టర్ గా కొత్త లుక్‌లో పవర్‌స్టార్ అదరగొట్టారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. యువ దర్శకుడు సుజిత్ తెరకెక్కిస్తున్న ఓజీలో పవన్ సరసన హీరోయిన్‌గా ప్రియాంక మోహన్ నటిస్తున్నారు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై దానయ్య నిర్మిస్తున్న ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తున్నారు. ఈ యాక్షన్ థ్రిల్లర్‌ను దసరా కానుకగా సెప్టెంబర్ 25న విడుదల చేయనున్నట్లు ఇటీవలే మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే.



## షష్టిపూర్తి ఒక ఎమోషనల్ ఫ్యామిలీ సినిమా : హీరో రూపేష్



ప్రముఖ నటుడు రాజేంద్ర ప్రసాద్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం షష్టిపూర్తి ఈ నెల 30న థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఓ తండ్రి, కొడుకుల మధ్య ఉన్న భావోద్వేగ సంబంధాలను, కుటుంబ విలువలను చక్కగా చూపించే ఈ సినిమా సెంటిమెంట్, ప్రేమ, అనుబంధాల మేళవింపుతో సాగనుంది. ఈ సినిమాకు దర్శకుడిగా పవన్ ప్రభా పరిచయమవుతుండగా, హీరోగా రూపేష్ నటించడమే కాకుండా, నిర్మాతగానూ వ్యవహరించారు. ఈ సినిమా విషయంలో రూపేష్ తన పర్సనల్ బాండింగ్ ను షేర్ చేసుకున్నారు. మొదట ఈ కథలో తనకున్న పాత్రకు కొత్త నటుడిని తీసుకుందామనుకున్నప్పటికి, స్క్రిప్ట్ చదివిన తరువాత తనకే ఆ పాత్ర బాగా సూటవుతుందని భావించి స్వయంగా నటించేందుకు ముందుకు వచ్చారు. నిర్మాతగా మాత్రమే కాదు, నటుడిగా తనలోని భావోద్వేగాలను వ్యక్తీకరించడంలో వచ్చిన అనుభవం మరింత సంతృప్తినిచ్చిందని చెప్పారు. ఇది కేవలం కథకు అనుబంధంగా తీసిన సినిమా కాదు, ప్రతి కుటుంబంలో ఎదురయ్యే అనుభూతులను తాకేలా రూపొందించబడి ఉండడం విశేషం. సంగీత దిగ్గజం ఇళయరాజా అందించిన బాణీలు ఇప్పటికే ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. కథలో ఉన్న భిన్న భావోద్వేగాలకు అనుగుణంగా ఒక్కో పాటకు వేర్వేరు వర్షన్లు రూపొందించడం విశేషం. ఈ అపూర్వమైన మ్యూజిక్ కోలాబరేషన్‌కి సాహిత్యరచయిత చైతన్య ప్రసాద్ కృషిని ప్రత్యేకంగా గుర్తించిన రూపేష్, కృతజ్ఞతలు తెలిపారు. సినిమా ప్రేమికులకు మాత్రమే కాదు, మ్యూజిక్ లవర్స్‌కు కూడా ఇది ఓ ప్రత్యేక అనుభవంగా నిలవబోతోంది.



## బ్యాక్ టు బ్యాక్ హిట్‌తో మీనూ మేడం బిజీ బిజీ

టాలీవుడ్‌లో ప్రస్తుతం మీనాక్షి చౌదరి టైం నడుస్తోంది. రాబోయే రోజుల్లో యంగ్ స్టార్ హీరోలకు జోడీగా ఈ అమ్మడు నటించబోతుంది. గత ఏడాదిలో లక్కీ భాస్కర్ సినిమాతో విజయాన్ని సొంతం చేసుకున్న మీనాక్షి చౌదరి ఈ ఏడాది ఆరంభంలో వెంకటేష్‌తో కలిసి అనిల్ రావిపూడి దర్శకత్వంలో ‘సంక్రాంతికి వస్తున్నాం’ సినిమాలో నటించి ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఎంతటి విజయాన్ని సొంతం చేసుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆ సినిమాలో పోలీస్ ఆఫీసర్‌గా, వెంకటేష్ మాజీ ప్రియురాలు అయిన మీనూ పాత్రలో ఈమె నటించి మెప్పించింది. ముఖ్యంగా మీనాక్షి చౌదరి అందంతో పాటు, అభినయం తో మెప్పించింది.గత ఏడాది ఆరంభంలో గుంటూరు కారం సినిమాలో నటించింది. ఆ సినిమాలో సెకండ్ హీరోయిన్‌గా కనిపించడంతో పాటు, ఆ సినిమా హిట్ కాకపోవడంతో మీనాక్షి చౌదరికి నిరాశే మిగిలింది. ఆ తర్వాత తమిళ్ సూపర్ స్టార్ విజయ్‌తో కలిసి ది గోట్ సినిమాలోనూ నటించింది. ఆ సినిమాతో తమిళనాట కూడా ఈమెకు మంచి గుర్తింపు దక్కింది. అయితే లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలు సూపర్ హిట్ కావడంతో టాలీవుడ్‌లోనే ఈమెకు ఎక్కువగా ఆఫర్లు వచ్చాయి. ప్రస్తుతం ఈమె రెండు క్రేజీ సినిమాల్లో ఈమె నటిస్తుంది. ఆ రెండు సినిమాల్లో ఒకటి ఈ ఏడాది విడుదల కానుండగా, మరోటి వచ్చే ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.నవీన్ పొలిశెట్టి హీరోగా రూపొందుతున్న అనగనగా ఒక రాజు సినిమాలో మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమా షూటింగ్ ప్రారంభం అయ్యి చాలా రోజులు అయింది. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమాను నిర్మిస్తున్న నేపథ్యంలో అంచనాలు మరింత పెరిగాయి. ఆ మధ్య నవీన్ పొలిశెట్టి, మీనాక్షి చౌదరి ల వీడియో ఒకటి బయటకు వచ్చింది. వీరిద్దరికి సరి జోడీ అంటూ అంతా ప్రశంసించారు.

## థియేటర్ల బంద్ చిన్న విషయం కాదు..

### ఎవరో మిస్ గైడ్ చేశారు: రాజేంద్రప్రసాద్



టాలీవుడ్ సీనియర్ నటుడు రాజేంద్రప్రసాద్ తాజా పరిణామాలపై స్పందించారు. థియేటర్ల బంద్ అనేది చిన్న విషయం కాదన్నారు. ఎవరో తప్పుడు వార్తలను సృష్టించి మిస్ గైడ్ చేశారని అన్నారు. ఈ మేరకు తన తాజాగా చిత్రం ‘షష్టిపూర్తి’ ప్రీరిలీజ్ వేడుకలో ఈ అంశంపై స్పందించారు. మే 30న ఈ మూవీ విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ… “థియేటర్లు మూసేయడం అనేది ఒకరు చెబితే చేసేది కాదు. అది సమష్టిగా తీసుకోవాల్సిన నిర్ణయం. ఎవరో కావాలనే వార్తలను సృష్టించి మిస్ గైడ్ చేశారు. చివరకు అది నిలబడలేదు కదా. ఇలాంటివి సృష్టించిన వారిని కనిపెడితే ఈ సమస్యకు ఫుల్‌స్టాప్ పడుతుంది. థియేటర్లను బంద్ చేస్తామనే మాట చిన్నది కాదు. ఇలాంటివి ఇంకెప్పుడూ జరగకూడదని కోరుకుంటున్నాను. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఈ విషయంలో బాధ్యత తీసుకుని దీని వెనుక ఎవరున్నారో కనిపెట్టాలని కోరడం హర్షించదగ్గ విషయం. ఇక, నేను ఎప్పుడూ డబ్బు సంపాదన కోసం సినిమాలు చేయలేదు. ఒకవేళ నేను సంపాదించిన డబ్బును కొందరు హీరోలు పెట్టుబడులు పెట్టినట్లు పెట్టి ఉంటే ఈపాటికి హైదరాబాద్, మద్రాసులలో వేల కోట్ల రూపాయల ఆస్తులు ఉండేవి. నేను సంపాదన గురించి పట్టించుకోకుండా కేవలం మంచి సినిమాలు చేశాను. పవన్ కల్యాణ్ నాకు తమ్ముడితో సమానం. కానీ, ఇప్పటివరకు ఆయన సినిమాల్లో నటించడం ఎందుకో కుదర్లేదు. త్వరలోనే ఆ అవకాశం రావాలని కోరుకుంటున్నాను” అని అన్నారు.

## ‘కన్నప్ప’ నుంచి శ్రీకాళహస్తి సాంగ్ విడుదల

మంచు విష్ణు ప్రధాన పాత్రలో బాలీవుడ్ డైరెక్టర్ ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం ‘కన్నప్ప’. ఈ మూవీ జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ జోరుగా ప్రమోషన్స్ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన మూవీ పోస్టర్లు, పాటలు, టీజర్లు, ట్రైలర్ కన్నప్పపై భారీ అంచనాలు నెలకొల్పాయి. ఇక, ఈ మూవీ ద్వారా మోహన్ బాబు మనవరాళ్లు, విష్ణు కూతుళ్లు అరియానా, వివియానా కూడా తెరంగేట్రం చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే వారి తాలూకు పోస్టర్లను మేకర్స్ విడుదల చేశారు. ఇక, ఈ చిత్రంలో భాగంగా ఈ సోదరిమణులు శ్రీకాళహస్తి స్థలపురాణాన్ని వివరించే లిరికల్ వీడియోను తాజాగా చిత్రబృందం విడుదల చేసింది. తెలుగుతో పాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో ఈ పాటను రిలీజ్ చేశారు.కాగా, ఈ చిత్రంలో రెబల్ స్టార్ ప్రభాస్ అతిథి పాత్రలో కనిపించనున్న సంగతి తెలిసిందే. అలాగే మోహన్ బాబు, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, శరత్ కుమార్, కాజల్ అగర్వాల్ తదితరులు ఇతర కీలక పాత్రలు పోషించారు.

